జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 18 జూలై 2026 | సంపుటి : 14 | సంచిక : 288 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం విశేషం: అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినోత్సవం, స్కంద పంచమి సూర్యోదయం: 5:35 । సూర్యాస్తమయం: 6:32 చంద్రోదయం: 9:14 । చంద్రాస్తమయం: 9:49 తిథి: శుద్ధ చవితి ఉ. 8:35 వరకు, తదుపరి పంచమి నక్షత్రం: పుబ్బ రా. 10:32 వరకు, తదుపరి ఉత్తర యోగం: వరియాన్ రా. 1:49 వరకు, తదుపరి పరిఘ కరణం: బవ ఉ. 8:35 వరకు, తదుపరి బాలువ రా. 8:06 వరకు, తదుపరి కౌలవ

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## భవిష్యత్ అవసరాలకు తగిన రీతిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం




పట్టణ కేంద్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నందున, నీరు, పారిశుధ్యం,భవన మౌలిక సదుపాయాల వ్యవస్థలపై డిమాండ్లు పెరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో ఆధునిక అభివృద్ధికి మెకానికల్, ఎలక్ట్రికల్ మరియు ప్లంబింగ్ (ఎంఈపి) సేవల సమర్థవంతమైన ప్రణాళిక,ఏకీకరణ ఆవశ్యకత నానాటికీ పెరుగుతోంది. నరెడ్కో తెలంగాణ, ఇండియన్ ప్లంబింగ్ అసోసియేషన్ (ఐపిఏ) హైదరాబాద్ చాప్టర్‌తో కలిసి బేసిక్ రిక్వయిర్మెంట్ అఫ్ ఎంఈపి సర్వీసెస్ & కో ఆర్డినేషన్ విత్ ఆర్కిటెక్ట్స్ & అదర్ కన్సల్టెంట్స్ ఎంఈపి సేవల ప్రాథమిక ఆవశ్యకత & ఆర్కిటెక్ట్‌లు,ఇతర కన్సల్టెంట్‌లతో సమన్వయం అనే అంశంపై ఒక వర్క్‌షాప్‌ను నిర్వహించింది.

## రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గుంజ రేణుక నారాయణను కలిసిన నేతలు

రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన గుంజ రేణుక నారాయణ కి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రెటరీ శేరిలింగంపల్లి వడ్డెర సంఘం అధ్యక్షులు ముద్దంగుల తిరుపతి అద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి ఆమెకు పూల బోకెను అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర వడ్డెర కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా గుంజ రేణుక నారాయణ ని నియమించిన సందర్భంగా వారిని వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.వడ్డెర సంఘం కార్పొరేషన్ చైర్మన్ గా గుంజ రేణుక నారాయణ ని నియమించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి, కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.గుంజ రేణుక నారాయణ కి శుభాకాంక్షలు అభినందనలు





# భూమి కోల్పోయిన రైతులకు పారదర్శకంగా ప్లాట్ల కేటాయింపు

### అన్ని మౌలిక వసతులతో ప్లాట్లు అందిస్తాం: చేవెళ్ల ఆర్డీవో పార్థ సింహారెడ్డి

### పూర్తి పరిహారం వచ్చే వరకు ప్లాట్లు వద్దంటూ రైతుల నిరసన

### లాటరీ విధానంలో రైతులకు ప్లాట్ల కేటాయింపు

# ట్రాఫిక్ అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట

### డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

### చేవెళ్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ తనిఖీలో జాయింట్ సీపీ జి. చందన దీప్తి



రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్ అండ్ అడ్మిన్) ఎస్ఎంటీ జి. చందన దీప్తి, ఐపీఎస్ పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారు, మైనర్ డ్రైవింగ్‌కు పాల్పడే వారిపై రాజీలేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం చేవెళ్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.



# కొత్తపల్లి గ్రామ శివారులోని బావిలో దూకి తల్లి, కుమార్తె, కొడుకు ఆత్మహత్యయత్నం తల్లి, కుమార్తె మృతి, ప్రాణాలతో బయటపడ్డ కొడుకు

**శంకర్ పల్లి జూలై 17( ప్రజా జ్యోతి )** శంకర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మండలంలో శు



క్రవారం నాడు కొత్తపల్లి గ్రామం రెవెన్యూ లోని ఆత్మహత్య....ఉదయం వెలుగులోకి వచ్చాయి. పోలీసులు తెలిపిన వివరాలు గురువారం అర్ధరాత్రి దారుణం చోటుచేసుకుంది.అందిన ఫిర్యాదు ప్రకారం వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం, సంగెం గ్రామానికి చెందిన ఉర్సైటి సుధాకర్ బతుకు దెరువు నిమిత్తం గత 10 సంవత్సరాల క్రితం భార్య వసంత( 36) సం.రాలు, వృత్తి: లేబర్, తన కూతురు నవ్య(15), 10 వ తరగతి మరియు కొడుకు వేణు(12) తో కలిసి కొత్తపల్లి గ్రామానికి వచ్చారు. రాజు అనే వ్యక్తి దగ్గర కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నారు, గురువారంనాడు రాత్రి సమయం అందాజా 10:00 గంటలకి భార్యాభర్తలిద్దరూ కుటుంబ విషయాలలో గొడవ పడ్డారు. దింతో మనస్థాపనికి గురైన వసంత తన ఇద్దరు పిల్లలతో కలిసి గ్రామ శివారులోని బావి వద్ద వెళ్లి, ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించింది. ఈ ఘటనలో వసంత మరియు నవ్య ఇద్దరు నీటిలో మునిగి చనిపోయినారు. కొడుకు వేణు చెట్టు కొమ్మలు పట్టుకొని ప్రాణాలతో బయటపడ్డాడు. వెతుక్కుంటూ వెళ్లిన తండ్రి కొడుకు ని రక్షించాడు. ఉదయం స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు తో పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఎన్యుమరేషన్ ఫారాలను వెంటనే పూర్తి చేసి బిఎల్ఓ లకు సమర్పించాలి.

ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో ఓటర్లకు విజ్ఞప్తి.



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై17(ప్రజాజ్యోతి)** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో ముఖ్యమైనదని,ఆ హక్కును కోల్పోకుండా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ(ఎస్ఐఆర్-26) కార్యక్రమం సజావుగా వేగంగా పూర్తయ్యేందుకు ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బూత్ లెవెల్ ఆఫీసర్(బిఎల్ఓ) ల వద్ద ఓటర్లు తీసుకున్న ఎన్యుమరేషన్ ఫారాలను వెంటనే పూర్తి చేసి సంబంధిత బిఎల్ఓ లకు అందించాలని, అందుకు శని, ఆదివారాలను సద్వినియోగం చేసుకోవాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ) శ్రీ వికాస్ మహతో ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఓటర్లు ఆలస్యం చేయకుండా ఎన్యుమరేషన్ ఫారాలను సకాలంలో అందజేస్తే తదుపరి కార్యాచరణ చేపడతామన్నారు.ఈ విషయాన్ని ఓటర్లందరూ గమనించి అధికారులకు సహకరించాలని ఆయన అన్నారు.

# పాత బోయిన్‌పల్లిలో దేవాలయంలో చోరీ

హుండీలు ధ్వంసం చేసి రూ.20 వేల నగదు అపహరణ -- నెల రోజుల్లో రెండో ఆలయ చోరీతో పోలీసులకు సవాల్



**బోయిన్ పల్లి, జూలై 17. ప్రజా జ్యోతి:** బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధి పాత బోయిన్‌పల్లి దేవి నల్ల పోచమ్మ ఆలయంలో అర్ధరాత్రి చోరీ చోటుచేసుకుంది.గుర్తుతెలియని దుండగులు ఆలయంలోకి ప్రవేశించి రెండు హుండీలను ధ్వంసం చేసి, అందులో ఉన్న సుమారు రూ.20 వేల నగదును అపహరించారు. శుక్రవారం తెల్లవారుజామున ఆలయానికి వచ్చిన అర్చకులు హుండీలు ధ్వంసమైనట్లు గుర్తించి వెంటనే బోయిన్‌పల్లి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ప్రాథమిక విచారణలో ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయడం లేదని పోలీసులు గుర్తించారు. దీంతో నిందితులను గుర్తించడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు.కాగా, నెల రోజుల వ్యవధిలో బోయిన్‌పల్లి పరిధిలో రెండు ఆలయాల్లో చోరీలు జరగడం స్థానిక భక్తుల్లో ఆందోళన కలిగిస్తోంది.వరుస ఆలయ చోరీల నేపథ్యంలో నిందితులను త్వరగా పట్టుకోవడం బోయిన్‌పల్లి పోలీసులకు సవాల్‌గా మారింది. పోలీసులు పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తూ నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# నీట్ ఫలితాల్లో" అపోలో" మెడికల్ అకాడమీ ప్రభంజనం.




**రంగారెడ్డి జూలై 17 (ప్రజా జ్యోతి)** దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలలో దిల్ సుఖ్ నగర్ "అపోలో" మెడికల్ అకాడమీ ప్రభంజనం సృష్టించి అత్యుత్తమ ర్యాంకులు సాధించమని అపోలో మెడికల్ అకాడమీ చైర్మన్ పోసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అకాడమీలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ అకాడమీ నుండి 620 మంది నీట్ రాయగా 405 విద్యార్థులు మెడికల్ సీట్లతో పాటు, 720 మార్కులకు గాను యస్. నిఖిల్ 700 మార్కులు సాధించినట్లు తెలిపారు. విద్యా విధానంలో మార్పులకు అనుగుణంగా అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో బోధించడం వల్లనే అత్యుత్తమ ఫలితాలు రాబట్టగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అల్వాల మధుసూదన్, అధ్యాపకులు శ్రీధర్, రాజు, కే వి ఆర్ ,సునిల్, ఎస్ ఎం ఆర్, హరి బాబు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా గంట సుదర్శన్ నియామకం



**రంగారెడ్డి జూలై 17 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా గంట సుదర్శన్ నియమితులయ్యారు. ఈ మేరకు గంట సుదర్శన్ కు బుధవారం తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్ సన్, ప్రధాన కార్యదర్శి పిండిగ వెంకన్న చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న గంట సుదర్శన్ ఉద్యమ కారుల సంక్షేమం కోసం భవిష్యత్తులో పని చేస్తారని ఆశిస్తూ ఈ నియామకం చేయడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్ సన్ పేర్కొన్నారు.రాష్ట్ర సాధనలో రాజీలేని పోరాటం చేసిన గంట సుదర్శన్ తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం హక్కుల కోసం క్రియాశీలకంగా పాల్గొంటారని ఆయన తెలిపారు.తెలంగాణ కోసం 2001 నుంచి సుదర్శన్ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారని రాష్ట్ర ప్రధాన పిండిగ వెంకన్న అలియాస్ తెలంగాణ వెంకన్న అన్నారు. తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్ సన్, ప్రధాన కార్యదర్శి పిండిగ వెంకన్న కు గంట సుదర్శన్ ధన్యవాదాలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఉద్యమ కారుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర నాయకులు బి. జాన్,జిల్లా నాయకులు ఇరుగు కిరణ్,కొమ్ము రాజశేఖర్,ఇరుగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఆషాఢ మాసం బోనాలు

గోల్కొండ అమ్మవారికి కొత్తూరు శివ సత్తి దర్శన్ స్వామి బోనం



పోతురాజుల వీరంగాలు, శివసత్తుల పూనకాలు



**కొత్తూర్ జులై 17 (ప్రజా జ్యోతి)** తెలంగాణ సంస్కృతి,విశిష్ట సాంప్రదాయాలకు అద్దం పట్టే చారిత్రాత్మక ఆషాఢ బోనాల జాతర హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో గురువారం అత్యంత అట్టహాసంగా ప్రారంభమైంది.ఈ బోనాల కార్యక్రమానికి కొత్తూరు శివ సత్తి దర్శన్ స్వామి శ్రీ జగదాంబ మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించారు.ఈ సందర్భంగా శివ సత్తి దర్శన్ స్వామి మాట్లాడుతూ.. అమ్మవారి దయతో ప్రజలందరూ చల్లగా ఉండాలని పాడిపంటలతో, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శివ సత్తి దర్శన్ స్వామి అమ్మవారిని కోరారు.

# మూసాపేట డిప్యూటీ కమిషనర్‌కు ఘన సన్మానం.. సేవలకు ప్రశంసల జల్లు!

తెలంగాణ రాష్ట్ర ఓసి సంఘం ప్రధాన కార్యదర్శి వై. భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారం



**కూకట్ పల్లి, జూలై 17 (ప్రజా జ్యోతి) :** మూసాపేట సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ఓసి సంఘం ప్రధాన కార్యదర్శి వై. భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజలకు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలందిస్తూ మున్సిపల్ పరిపాలనలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వై. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిబద్ధతతో పనిచేస్తే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందన్నారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ మున్సిపల్ సేవలను మెరుగుపరిచేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సహకారంతో నగరాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా మరింత సమర్థవంతంగా సేవలందిస్తామని తెలిపారు.ఈ మర్యాదపూర్వక భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగగా, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పలువురు ఓసి సంఘం నాయకులు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు పై వినూత్న ప్రచారం.. సూరారంలో కోల రవీందర్ ముదిరాజ్ అవగాహన ర్యాలీ



**కుత్బుల్లాపూర్ జులై 17(ప్రజా జ్యోతి )** సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ వినూత్న ప్రచారం సర్,పై సర్ కార్యక్రమాన్ని అవగాహన కల్పిస్తూ సూరారం కాలనీలో బస్ స్టాప్ లో, ఫస్ట్ హోం జెండా సెకండ్ హోమ్ జెండా,సూరారం ఎక్స్ రోడ్, ప్రాంతాలలో ప్రజలకు ఎడ్యుకేట్ చేస్తూ మీరు తప్పనిసరిగా ఓటును నమోదు చేసుకోవాలని భవిష్యత్తులో ఓటు ఆధార్ లింక్ చేసే అవకాశాలు ఉన్నాయని అప్పుడు మనకు ఇబ్బంది జరగవచ్చు అని వారికి అవగాహన కల్పిస్తూ సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజు ప్రజల వద్దకు నేరుగా వెళ్లి, కొత్తగా ఓటు నమోదు చేసుకో వాల ని మీ సేవ ఆన్లైన్ లో, చేసుకోవాలని మీ ఇంట్లో సెల్ స్మార్ట్ ఫోన్ ఉన్నట్టయితే మీ పిల్లల ద్వారా కూడా ఆన్లైన్లో చేసుకోవచ్చని, సొంతంగా స్కెచ్ పెన్ తో కాటన్ బట్ట పై వ్రాసి బ్యానర్ తో ప్రచారం చేయడం, సొంత మైకుల ద్వారా రికార్డు చేసి అక్కడక్కడ చౌరస్తాలో మైకు ద్వారా వినిపించడం జరుగుతున్నది, ఈ కార్యక్రమంలో 60 గజాల శ్యామ్,గుట్ట అశోక్ ఆర్ లక్ష్మీనారాయణ,జి రమేష్, రాజు,ఆంజనేయులు,దేవి రెడ్డి మొదలగువారు సీనియర్ సిటిజన్ తో పాటు, యువకులు, ఈ యొక్క ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ప్రచారాన్ని చూసి ప్రజలు వారి సెల్ఫోన్లో బంధించడం ఇతరులకు పంపడం గర్వకారణం

# విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జులై 17(ప్రజా జ్యోతి** )కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 289 దూలపల్లి డివిజన్‌లో మాజీ సర్పంచ్, కొంపల్లి పాక్స్ వ్యవస్థాపకులు మరియు మాజీ చైర్మన్ కీ.శే. బుర్రా అగయ్య -- బుర్రా రుక్కమ్మ (లక్ష్మీదేవి) దంపతుల విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కీ.శే. బుర్రా అగయ్య -- బుర్రా రుక్కమ్మ (లక్ష్మీదేవి) దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి వారి సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

స్పష్టం చేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి



**కుత్బుల్లాపూర్ జులై 17( ప్రజా జ్యోతి )** మేడ్చల్ మల్కాజి గిరి జిల్లా పరిధిలో పనిచేస్తున్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు మీడియా అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తామని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే - ఐజేయు) రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డమీది బాలరాజు, దొంతుల వెంకట్రాం రెడ్డిలతో పాటు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ ప్రతినిధులు శుక్రవారం జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా పరిధిలో జర్నలిస్టులుగా పని చేస్తున్న సీనియర్ రిపోర్టర్లందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు జిల్లా టియుడబ్ల్యూజే ప్రతినిధులు మాట్లాడుతూ నిబంధనలు పేరుతో కొంతమందికి ఇబ్బంది కలిగించకుండా అందరికీ కార్డులు అందించే విధంగా చూడాలని కోరారు. అక్రిడేషన్ కార్డుల జారీలో జాప్యం చేయకుండా, అందరికీ అందజేయాలని, దీనికి అక్రిడిటేషన్ కమిటీ సహకారం అందజేస్తుందని తెలిపారు. కమిటీ ప్రతినిధుల వినతి మేరకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే జర్నలిస్టులందరికీ న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ సభ్యుడు మల్కయ్య, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవిచంద్ర, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు రామారావు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రవి కిరణ్ రెడ్డి, డబ్ల్యూడబ్ల్యూజే ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వన్ వార్డ్ ఎవ్రీ డే అల్లాపూర్ వార్డులో పౌర సమస్యలను సమీక్షించిన కమిషనర్


సైబరాబాద్ మునిపల్ కమిషనర్ సృజన ఐఏఎస్



**శేరిలింగంపల్లి,జూలై 17 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్వన్ వార్డ్ ఎవ్రీ డే కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ సంబంధిత విభాగాల అధికారులతో కలిసి కూకట్‌పల్లి జోన్, మూసాపేట్ సర్కిల్ పరిధిలోని అల్లాపూర్ వార్డును సందర్శించి పౌర సమస్యలను సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ ప్రజాప్రతినిధులు,రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు,స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వార్డు అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకున్నారు.గూడ్స్ షెడ్ రోడ్ నుంచి ఐడీఎల్ చెరువు వరకు లింక్ రోడ్డు ప్రతిపాదన, ఇంటింటి చెత్త సేకరణ కోసం ఎస్ ఏ టి ఆటోల సంఖ్య పెంపు,రామారావు నగర్ కాలనీలో నాలా విస్తరణ,డే-గ్లో సైన్‌బోర్డులు మరియు అదనపు వీధి దీపాల ఏర్పాటులిలి వంటి అంశాలను స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.అదేవిధంగా సర్దార్ నగర్, రామారావు నగర్,శ్రీనగర్ కాలనీల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, క్రమబద్ధమైన తాగునీటి సరఫరా, మ్యాన్‌హోల్స్ మరమ్మతులు,డీసిల్టింగ్, ఇండోర్ స్టేడియానికి షూ ర్యాకులు, అల్మారాల ఏర్పాటు, ఆర్‌కే సొసైటీ కాలనీలోని బస్తీ దవాఖానకు మరుగుదొడ్లు,ప్రహరీ గోడ నిర్మాణం, క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించడం, దోమల నియంత్రణ చర్యలు చేపట్టడం వంటి అంశాలపై కూడా చర్చించారు.ప్రజలు ప్రస్తావించిన సమస్యలను పరిశీలించి,సంబంధిత శాఖలు మరియు లైన్ ఏజెన్సీలతో సమన్వయం చేసుకుని ప్రాధాన్యతా పనులను త్వరితగతిన చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.వన్ వార్డ్ ఎవ్రీ డే కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో పౌర సమస్యలను నేరుగా తెలుసుకుని, ప్రజలతో మమేకమవుతూ వార్డు అభివృద్ధికి అవసరమైన చర్యలను వేగవంతం చేయడం లక్ష్యమని కమిషనర్ పేర్కొన్నారు.

# రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ ఈ-కేవైసీ తప్పనిసరి

జూలై 30లోపు ప్రక్రియ పూర్తి చేయని వారికి భవిష్యత్తులో ఇబ్బందులు
ఉప్పల్ ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహాన్ కీలక సూచన




**ఉప్పల్,జూలై 17,(ప్రజాజ్యోతి)** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఉప్పల్ మండల పరిధి లోని రేషన్ కార్డు లబ్ధిదారులందరూ తప్పనిసరిగా తమ ఈ-కేవైసీ (బయోమెట్రిక్ నమోదు) ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహాన్ తెలిపారు. రేషన్ కార్డులో పేరున్న ప్రతి లబ్ధిదారుడు, కుటుంబంలోని ప్రతి సభ్యుడు వ్యక్తిగతంగా హాజరై బయోమెట్రిక్ నమోదు చేయించుకోవడం తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం తమకు కేటాయించిన చౌకధరల దుకాణం లేదా సమీపంలోని రేషన్ దుకాణాన్ని సందర్శించి ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం నిర్ణయించిన గడువు జూలై 30 లోపు ముగియనున్న నేపథ్యంలో, ఎవరూ చివరి వరకు వేచి ఉండకుండా ముందుగానే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. గడువు దాటిన తర్వాత ఈ-కేవైసీ చేయించని రేషన్ కార్డులకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవిష్యత్తులో రేషన్ పంపిణీతో పాటు ఇతర సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఉప్పల్ మండలంలోని అన్ని రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, కుటుంబ సభ్యులందరితో కలిసి సమీప రేషన్ దుకాణానికి వెళ్లి బయోమెట్రిక్ నమోదు పూర్తి చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ప్రజల సౌకర్యార్థం ఈ ప్రక్రియను వేగవంతంగా నిర్వహిస్తున్నామని, ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత రేషన్ డీలర్ లేదా మండల పౌర సరఫరాల కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# బాలానగర్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా జి. ప్రశాంత్ బాధ్యతలు



**బాలానగర్, జూలై 17 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా జి. ప్రశాంత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా విధులు నిర్వహించిన టి. నర్సింహా రాజు గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా బదిలీ కావడంతో, ఆయన స్థానంలో జి. ప్రశాంత్‌ను నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ జి. ప్రశాంత్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రాజీలేని విధంగా పనిచేస్తామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందిస్తామని చెప్పారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూనే నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నూతన సీఐను ఎస్‌ఐలు హాజీ మియా, వినోద్ కుమార్, హెడ్ కానిస్టేబుళ్లు శేఖర్, ఆనంద్ కుమార్ తోపాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

# సార్ పై ఇంటింటికీ అవగాహన

. ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్‌లో ఆటో ప్రచారానికి శ్రీకారం




**బోయిన్‌పల్లి,జూలై 17.(ప్రజా జ్యోతి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సార్) ప్రక్రియపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తన స్వంత నిధులతో ప్రత్యేక ఆటో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి సార్ ప్రక్రియకు సంబంధించిన సమాచారం చేరేలా ఈ ప్రచారాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఓటరు సార్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని, తమ ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.ఈ ఆటో ప్రచారం ద్వారా సార్ ప్రక్రియకు సంబంధించిన పూర్తి సమాచారం ప్రజలకు చేరవేసి, ఎలాంటి సందేహాలు లేకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ హరినాథ్, సీనియర్ నాయకులు జే.కే. తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్తు బాలికల పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

నాణ్యతలేని మధ్యాహ్న భోజనంతో విద్యార్థులు ఇబ్బందులు
ఎస్ఎఫ్ఐ రంగరెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రణయ్



**రాజేంద్రనగర్, జూలై 17 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ జిల్లా పరిషత్తు బాలికల పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రంగరెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రణయ్ అన్నారు.
ఎస్ఎఫ్ఐ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో శంషాబాద్ జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే.వై. ప్రణయ్ మాట్లాడుతూ, పాఠశాల ప్రారంభమై దాదాపు రెండు నెలలు కావస్తున్నప్పటికీ ఇప్పటి వరకు విద్యార్థినులకు యూనిఫామ్‌లు అందజేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.అలాగే పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత సరిగా లేదని, బియ్యం నాణ్యత లేకపోవడం వల్ల అన్నం మెత్తగా ఉండి విద్యార్థినులు తినలేకపోతున్నారని తెలిపారు. విద్యార్థులతో భోజనం చేస్తూ చర్చించగా సుమారు 30 శాతం మంది విద్యార్థినులు మధ్యాహ్న భోజనం చేయకుండా ఇంటి నుంచే టిఫిన్లు తెచ్చుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను మండల విద్యాధికారికి ఫోన్ చేసి వారి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అధికారులు నిర్లక్ష్యం కొనసాగిస్తే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్‌తో మాట్లాడి పాఠశాలలోని మూత్రశాలలను వెంటనే శుభ్రపరచాలని సూచించారు. పరిశుభ్రత లేకపోతే విద్యార్థినులు అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి వర్ధన్, రుద్రాక్ష, బిట్టు, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ
యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలని పిలుపు
బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్,బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కడల శ్రీశైలం




**కొత్తూర్ జులై 17 (ప్రజా జ్యోతి)** ఎన్నికల ముందు నిరుద్యోగుల డిక్లరేషన్ పేరుతో రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ విమర్శించారు.బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలని మాజీమంత్రి కేటీఆర్,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపు మేరకు,శనివారం సరూర్‌నగర్ స్టేడియంలో జరగనున్న యువ సంగ్రామ సదస్సుకు మద్దతుగా కొత్తూరు పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎమ్మె సత్యనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేపటి చల్లో సరూర్నగర్ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని,నియోజకవర్గంలోని యువత,విద్యార్థులు,నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో యువ సంగ్రామ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వద్దే బాలయ్య, మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ లు బ్యాగరి సత్తయ్య,జంగయ్య యాదవ్,బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేశాల జైపాల్,బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కడల శ్రీశైలం,మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ నాయక్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రావు,గుండు సురేష్,అశోక్, జంగయ్య,దయ్యాల పాండు,మోహన్ నాయక్,రఘు నాయక్,వద్దే మహేష్,నజీర్, తదితరులు పాల్గొన్నారు.

# స్వల్పకాలిక పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వండి

మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్ లాల్



**చేవెళ్ల జూలై 17(ప్రజా జ్యోతి):** వర్షాభావ పరిస్థితుల్లో రైతులు తక్కువ నీటితో సాగయ్యే స్వల్పకాలిక పంటలు, కూరగాయల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని చేవెళ్ల మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్ లాల్ సూచించారు. నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుంటే నష్టాలను తగ్గించుకోవడంతో పాటు ఆదాయం పెంచుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ సూచించిన స్వల్పకాలిక పంటల్లో పెసర (60--70 రోజులు), మినుములు (70--80 రోజులు), నువ్వులు (75--90 రోజులు), సజ్జలు (75--85 రోజులు), జొన్న, స్వల్పకాలిక మొక్కజొన్న రకాలు (90--100 రోజులు) ఉన్నాయి. పరిమిత నీటి వనరులు ఉన్న రైతులు డ్రిప్ నీటిపారుదల ద్వారా బెండకాయ, టమాట, వంకాయ, మిరప, దొండకాయ, బీరకాయ, కాకరకాయ, సొరకాయ, చిక్కుడు, గుమ్మడికాయ వంటి కూరగాయలను సాగు చేస్తే మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. అలాగే కంది--పెసర, కంది--మినుములు, పత్తి--పెసర, మొక్కజొన్న--కంది వంటి మిశ్రమ, అంతర పంటల సాగు చేపట్టడం ద్వారా పంట నష్టాలను తగ్గించుకోవచ్చని సూచించారు. డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ నీటిపారుదల పద్ధతులు వినియోగించడం, వర్షపు నీటిని నిల్వ చేయడం, మల్చింగ్ చేపట్టడం, ఉదయం లేదా సాయంత్రం వేళల్లోనే నీటిపారుదల నిర్వహించడం ద్వారా నీటిని ఆదా చేయాలని తెలిపారు. రైతులు వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ వ్యవసాయ పనులు చేపట్టాలని, అవసరమైతే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలను తగ్గించుకునేందుకు పంట బీమా పథకాలను వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి సూచించారు.

# సూపర్ ప్రీమియం స్పిరిట్స్‌కు కీలక మార్కెట్‌గా తెలంగాణ

-ఏబీడీ మాస్ట్రో ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ విక్రమ్ బసు



**హైదరాబాద్, జూలై 17 (ప్రజా జ్యోతి) :** సూపర్-ప్రీమియం స్పిరిట్స్‌కు కీలక మార్కెట్‌గా తెలంగాణ రాష్ట్రం మారిందని ఏబీడీ మాస్ట్రో ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ విక్రమ్ బసు పేర్కొన్నారు. అలైడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలర్స్(ఏబీడీ) అనుబంధ సంస్థ ఏబీడీ మాస్ట్రో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తెలంగాణ మార్కెట్‌లో ఏఓడీహెచ్ ఐరిష్ విస్కీ, వుడ్ బర్న్స్ కాంటెంపరరీ రేర్ ఇండియన్ విస్కీ, యెల్లో డిజైనర్ విస్కీలను విడుదల చేసినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాలీవుడ్ నటుడు రణవీర్ సింగ్ సహ-స్థాపించిన ఏబీడీ మాస్ట్రో, హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ బ్రాండ్‌లను ఆవిష్కరించినట్లు తెలిపారు. మూడు బ్రాండ్‌లు ప్రస్తుతం హైదరాబాద్‌లోని ప్రముఖ రిటైల్ స్టోర్లతో పాటు ఎంపిక చేసిన ప్రీమియం బార్లు, రెస్టారెంట్‌లలో లభిస్తున్నాయని తెలిపారు.

# 2030 నాటికి 2 కోట్లకు చేరనున్న గిగ్ వర్క్‌ఫోర్స్

రెడ్‌సీర్ స్ట్రాటజీ కన్సల్టెంట్స్ నివేదికలో వెల్లడి

**హైదరాబాద్, జులై 17 (ప్రజా జ్యోతి) :** రెడ్‌సీర్ స్ట్రాటజీ కన్సల్టెంట్స్ విడుదల చేసిన 'గిగ్ ఇంటర్నెట్ వర్క్‌ఫోర్స్ ఇన్ ఇండియా : బ్రిడ్జ్ టు -20 మిలియన్ లైవ్‌లీహుడ్స్' ప్రకారం భారత్‌లో నెలవారీ యాక్టివ్ గిగ్ ఇంటర్నెట్ వర్క్‌ఫోర్స్ 2030 నాటికి ప్రస్తుతం ఉన్న 60 లక్షల నుంచి 1.7 - 2.1 కోట్లకు చేరనుందని రెడ్‌సీర్ స్ట్రాటజీ కన్సల్టెంట్స్ భాగస్వామి కుశాల్ భట్నాగర్ శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ డెలివరీ, రైడ్-హెయిలింగ్, హోమ్ సర్వీసెస్ రంగాలు ఉపాధి, అధిక ఆదాయం, నైపుణ్యాభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు. సర్వేలో 54 శాతం మంది గిగ్ ప్లాట్‌ఫారమ్‌లలో చేరకముందు వేతన ఉద్యోగాల్లో లేరని, పూర్తిస్థాయి గిగ్ వర్కర్లు ఇతర అసంఘటిత రంగాల కంటే 2.5 రెట్లు అధిక నికర ఆదాయం పొందుతున్నారని తెలిపారు. 70 శాతం మంది గిగ్ అనుభవం భవిష్యత్ ఉపాధి అవకాశాలను మెరుగు పరుస్తుందని అభిప్రాయపడ్డారు. మహిళల భాగస్వామ్యం, సామాజిక భద్రత, సంక్షేమ పథకాల విస్తరణపై దృష్టి అవసరమని నివేదిక పేర్కొందని, గిగ్ ఎకానమీ నిరుద్యోగ సమస్య తగ్గింపులో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.

# దళిత సంక్షేమ పథకాల అమలుపై కాంగ్రెస్ దళిత ప్రజాప్రతినిధుల సమీక్ష

దళిత నియోజకవర్గాల అభివృద్ధిపై సీఎం దృష్టికి సమస్యలు తీసుకెళ్తాం: ఎంపీ డా. మల్లు రవి



**బోయిన్ పల్లి, జూలై 17.(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం దళిత నియోజకవర్గాల్లో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై తెలంగాణ కాంగ్రెస్‌కు చెందిన ఎస్సీ ఎంపీలు, ఎమ్మెల్యేలు శుక్రవారం సోమాజిగూడలోని దిల్ ఖుషా గెస్ట్ హౌస్‌లో సమావేశమయ్యారు. ఎంపీ డా. మల్లు రవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దళిత నియోజకవర్గాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సమగ్ర అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా దళిత నియోజకవర్గాల్లో ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన చర్యలు చేపట్టేలా కృషి చేస్తామని నాయకులు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు 'జన చైతన్య యాత్ర' నిర్వహించే అంశంపైనా సమావేశంలో చర్చించినట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో ఎంపీ డా. మల్లు రవి, ఎమ్మెల్యేలు శ్రీగణేష్, మేడిపల్లి సత్యం, డా. కవ్వంపల్లి సత్యనారాయణ, వంశీకృష్ణ, కాలే యాదయ్య, ఆర్. నాగరాజు, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ అవసరాలకు తగిన రీతిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం

## రూపొందించాల్సిన ప్రణాళికపై అవగాహన కల్పిస్తోన్న నరెడ్కో తెలంగాణ







**శేరిలింగంపల్లి,జూలై 17 (ప్రజాజ్యోతి)::** పట్టణ కేంద్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నందున, నీరు, పారిశుధ్యం,భవన మౌలిక సదుపాయాల వ్యవస్థలపై డిమాండ్లు పెరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో ఆధునిక అభివృద్ధికి మెకానికల్, ఎలక్ట్రికల్ మరియు ప్లంబింగ్ (ఎంఈపి) సేవల సమర్థవంతమైన ప్రణాళిక,ఏకీకరణ ఆవశ్యకత నానాటికీ పెరుగుతోంది. నరెడ్కో తెలంగాణ, ఇండియన్ ప్లంబింగ్ అసోసియేషన్ (ఐపిఏ) హైదరాబాద్ చాప్టర్‌తో కలిసి బేసిక్ రిక్వయిర్మెంట్ అఫ్ ఎంఈపి సర్వీసెస్ ఛ కో ఆర్డినేషన్ విత్ ఆర్కిటెక్ట్స్ ఛ అదర్ కన్సల్టెంట్స్ ఎంఈపి సేవల ప్రాథమిక ఆవశ్యకత ఛ ఆర్కిటెక్ట్‌లు,ఇతర కన్సల్టెంట్‌లతో సమన్వయం అనే అంశంపై ఒక వర్క్‌షాప్‌ను నిర్వహించింది.సమర్థవంతమైన, పర్యావరణ అనుకూలమైన,పటిష్టమైన అభివృద్ధిని రూపొందించడంలో ఎంఈపి వ్యవస్థల పాత్రపై అవగాహన కల్పించడానికి ఈ వర్క్‌షాప్‌లో డెవలపర్లు, ఆర్కిటెక్ట్‌లు, కన్సల్టెంట్‌లు,పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు.నివాస,వాణిజ్య ప్రాజెక్టుల దీర్ఘకాలిక పనితీరు,పర్యావరణ అనుకూలతను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషించే ప్రారంభ దశ మౌలిక సదుపాయాల ప్రణాళిక, నీటి నిర్వహణ వ్యవస్థలు,భాగస్వాముల సమన్వయంపై పరిశ్రమ అవగాహనను విస్తృతం చేయడంపై ఈ కార్యక్రమం దృష్టి సారించింది. ప్రాజెక్ట్ భాగస్వాముల మధ్య సమన్వయం లోపించడం,ఎంఈపి ఏకీకరణలో జాప్యం, నీటి నిర్వహణ మౌలిక సదుపాయాలపై తగినంత శ్రద్ధ చూపకపోవడం వంటివి తరచుగా ప్రాజెక్ట్ లోపాలకు,అధిక జీవితకాల వ్యయాలకు , భవనాలకు కార్యాచరణ సవాళ్లకు దారితీస్తాయని పరిశ్రమ నిపుణులు పేర్కొన్నారు.

సమర్థవంతమైన ప్రాజెక్ట్ అభివృద్ధికి ముందస్తు ఎంఈపి ప్రణాళిక అత్యవసరం ఇనీషియల్ ఎంఈపి ఫుట్ ప్రింట్ రిక్వైర్మెంట్స్ ఎట్ ది ప్రాజెక్ట్ బిగినింగ్ స్టేజ్ ( ప్రాజెక్ట్ ప్రారంభ దశలో ప్రాథమిక ఎంఈపి కార్యనిర్వాహక అవసరాలు) అనే అంశంపై జరిగిన ఒక సెషన్‌లో, ఇండియన్ ప్లంబింగ్ అసోసియేషన్ (ఐపిఏ) సభ్యులు సంజయ్ భిలారే, ప్రాజెక్ట్ ప్రణాళిక యొక్క తొలి దశలలోనే ఎంఈపి అంశాలను ఏకీకృతం చేయవలసిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. డిజైన్ దశలోనే యుటిలిటీ షాఫ్ట్‌లు, పరికరాల గదులు, ప్లంబింగ్ నెట్‌వర్క్‌లు,విద్యుత్ మౌలిక సదుపాయాల అవసరాలను గుర్తించడం ద్వారా, ప్రాజెక్ట్ జీవితకాలంలో తరువాతి దశలో ఖరీదైన మార్పులను ఎలా తగ్గించవచ్చో ఈ సెషన్‌లో చర్చించారు.భవన పనితీరును మెరుగుపరచడానికి, ప్రాజెక్ట్ సామర్థ్యాన్ని పెంచడానికి,నిర్మాణ సమయంలో సమన్వయ సవాళ్లను నివారించడానికి డెవలపర్లు, ఆర్కిటెక్టులు, స్ట్రక్చరల్ ఇంజనీర్లు,ఎంఈపి కన్సల్టెంట్ల మధ్య మరింత సన్నిహిత సహకారం అవసరాన్ని కూడా ఈ చర్చ నొక్కి చెప్పింది.

# రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గుంజ రేణుక నారాయణను కలిసిన నేతలు

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ, శేరిలింగంపల్లి వడ్డెర సంఘం అధ్యక్షులు ముద్దంగుల తిరుపతి అద్వర్యంలో సన్మానం..



**శేరిలింగంపల్లి,జూలై 17 (ప్రజాజ్యోతి):**రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన గుంజ రేణుక నారాయణ కి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రెటరీ శేరిలింగంపల్లి వడ్డెర సంఘం అధ్యక్షులు ముద్దంగుల తిరుపతి అద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి ఆమెకు పూల బోకెను అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర వడ్డెర కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా గుంజ రేణుక నారాయణ ని నియమించిన సందర్భంగా వారిని వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.వడ్డెర సంఘం కార్పొరేషన్ చైర్మన్ గా గుంజ రేణుక నారాయణ ని నియమించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి, కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.గుంజ రేణుక నారాయణ కి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసిన నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ మంజల్కర్,శ్రామిక శక్తి అవార్డు గ్రహీత తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి,టిపిసిసి లేబర్ సెల్ వైస్ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి,టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరమల్ల వీరేందర్ గౌడ్ శ్రమశక్తి అవార్డు గ్రహీత టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఏ బ్లాక్ మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఉయ్యూరు శ్రీదేవి,శేరిలింగంపల్లి నియోజకవర్గం టిపిసిసి లేబర్ సెల్ అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమ్మలి మాణిక్యం, బ్రహ్మానందం నాగరాజు,ఉయ్యూరు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ యూజీ ఫలితాల్లో రెసోనెన్స్ జయకేతనం







**శేరిలింగంపల్లి, జూలై 17 (ప్రజాజ్యోతి):** నీట్ 2026 ఫలితాల్లో రెసోనెన్స్ జూనియర్ కళాశాలల విద్యార్థులు జయకేతనం ఎగరవేశారు. జాతీయ స్థాయిలో 4, 68 అత్యున్నత ర్యాంకులు సాధించడమే కాకుండా హైదరాబాద్ క్యాంపస్‌ల నుంచి 250 మందికి పైగా విద్యార్థులు మెడికల్ సీట్లు దక్కించుకునే దిశగా నిలిచారు.ఈ మేరకు మాదాపూర్ లో గల ఆశ్రయ కన్వెన్షన్లో ఈ విజయాన్ని సెలబ్రెట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ నీట్ 2026లో మా విద్యార్థులు కనబరిచిన అసాధారణ ప్రతిభ, వారి అంకితభావానికి, క్రమశిక్షణతో కూడిన ప్రిపరేషన్‌కు నిదర్శనమన్నారు.4, 68 వంటి టాప్ ర్యాంకులు సాధించడంతో పాటు మా హైదరాబాద్ క్యాంపస్‌ల నుంచి 250 మందికి పైగా విద్యార్థులు మెడికల్ సీట్లు సాధించే అవకాశం ఉండటం రెసోనెన్స్ కుటుంబానికి గర్వకారణం అన్నారు. ఈ విజయానికి సహకరించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, అకడమిక్ బృందాలకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో డాక్టర్లు కావాలనుకునే విద్యార్థులకు నిపుణులైన అధ్యాపకుల మార్గదర్శకత్వం, క్రమబద్ధమైన అకడమిక్ ప్లానింగ్, సమగ్రమైన స్టడీ మెటీరియల్, క్రమం తప్పకుండా పరీక్షలు, ప్రతిభను విశ్లేషించడం, వ్యక్తిగత పర్యవేక్షణ అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. విజేతలకు అభినందనలు తెలియజేశారు. డాక్టర్లు కావాలనే వారి కలలను సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్న విద్యార్థులకు భవిష్యత్తులో మరిన్ని విజయాలు లభించాలని ఆకాంక్షించారు.రెసోనెన్స్‌లో రెండేళ్ల రెగ్యులర్ క్లాస్‌రూమ్ విద్యార్థి హిమాన్షు కుమార్ 720 మార్కులకు 690 మార్కులు సాధించి జాతీయ స్థాయిలో టాపర్‌గా నిలిచారు. జెన్–ఈడబ్ల్యుఎస్ కేటగిరీలో ఆలిండియా 4వ ర్యాంకు, ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 111వ ర్యాంకు సాధించారు. ఇంకో రెండేళ్ల రెగ్యులర్ క్లాస్‌రూమ్ విద్యార్థి అతిపాముల భార్గవ 720 మార్కులకు 680 మార్కులతో హైదరాబాద్ టాపర్‌గా నిలిచారు. ఈయన ఓబీసీ ఎన్సీఎల్ కేటగిరీలో ఆలిండియా 68వ ర్యాంకు, ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 268వ ర్యాంకుతో సత్తా చాటారు. ఈ ఫలితాలు నీట్లో సాధించిన అసాధారణమైన విజయానికి నిదర్శనంగా నిలిచాయి.

# హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ ను వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



**శేరిలింగంపల్లి,జూలై 17 (ప్రజాజ్యోతి):**ప్రారంభోత్సవ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు,శాసన మండలి సభ్యులు ఏ.వి.ఎన్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ ను అత్యాధునిక , మెరుగైన సౌకర్యాలతో పునరాభివృద్ధి చేసి మోడల్ రైల్వే స్టేషన్ గా ప్రారంభించడం పై హర్షం వ్యక్తం చేసిన....బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అమృత్ భారత్ స్టేషన్ యోజన స్కీమ్ తో 261 రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి చేయగా ఈరోజు 75 అమృత్ భారత్ స్టేషన్లు ప్రారంభిస్తున్న సందర్భంగా 26 కోట్లతో మెరుగైన వసతులు,సరికొత్తగా ఆధునీకరించిన హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ ను జాతికి అంకితం ఇస్తూ వర్చువల్ గా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు,శాసన మండలి సభ్యులు ఏ.వి.ఎన్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి,సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులతో కలిసి పాల్గొన్న ..బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ లక్ష్యం గా దేశాభివృదే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్నారని, దేశాభివృద్ధిలో కనెక్టివిటీ అనేది ఒక ముఖ్యమని, గ్రామలలో కనెక్టివిటీ పెంచేందుకు దాదాపు 4 లక్షల కిలోమీటర్లు గ్రామీణ రహదారుల నిర్మించారని, 2014లో 91 వేల కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉండగా ఇప్పుడు 1.46 లక్షల కిలోమీటర్లకు పెరిగాయని,రోజుకు దాదాపు 34 కిలోమీటర్ల రహదారుల నిర్మాణలు జరుగుతున్నాయన్నారు,మెట్రో రైల్ నెట్‌వర్క్ 248 కిలోమీటర్ల నుంచి 1,095 కిలోమీటర్లకు పెరిగిందని తెలియజేశారు,164 కి పైగా వందే భారత్ రైళ్లను తీసుకొచ్చారన్నారు, అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ ద్వారా 261 రైల్వే స్టేషన్లు అభివృధి చేసి, ఈరోజు 75 రైల్వే స్టేషన్ల ను మోడీగా వర్చువల్ గా ప్రారంభిస్తుండడం ఈరోజు ప్రారంభించే 75 రైల్వే స్టేషన్ల లో మన హైటెక్ సిటీ స్టేషన్ ప్రారంభించడం మనకు శేరిలింగంపల్లి ప్రజలకు ఎంతో శుభపరిణామని అన్నారు,అలాగే మొన్న పలు రైళ్లు ప్రయాణికుల కోరిక మేరకు ఆపాలని,లింగంపల్లి రైల్వే స్టేషన్ కూడా అభివృధి చేయాలని కోరడం జరిగింది, త్వరలోనే మోడీ నాయకత్వంలో జారుతుందని ఆశిస్తున్నానని ఆశాభావం వ్యక్తం చేస్తూ,మోదీ నాయకత్వంలో దేశం వేగంగా అభివృధి చెందుతుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ,డివిజన్ నాయకులు, పదాధికారులు,వివిధ మోర్చల నాయకులు, పదాధికారులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బాలానగర్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా జి. ప్రశాంత్ బాధ్యతలు



**బాలానగర్, జూలై 17 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా జి. ప్రశాంత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా విధులు నిర్వహించిన టి. నర్సింహ్ రాజు గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్ఓ)గా బదిలీ కావడంతో, ఆయన స్థానంలో జి. ప్రశాంత్‌ను నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ జి. ప్రశాంత్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రాజీలేని విధంగా పనిచేస్తామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందిస్తామని చెప్పారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూనే నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నూతన సీఐను ఎస్ఐలు హాజీ మియా, వినోద్ కుమార్, హెడ్ కానిస్టేబుళ్లు శేఖర్, ఆనంద్ కుమార్ తోపాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

# ఎస్ఐఆర్ అవగాహన సమావేశం పాల్గొన్న కొమిరిశెట్టి సాయిబాబా




**శేరిలింగంపల్లి, జూలై 17 (ప్రజాజ్యోతి):**శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గంలో ఉన్న ఎంఎస్ కన్వెన్షన్ హాల్‌లో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రతి బీఎల్ఏ పూర్తి అవగాహనతో పనిచేయాలని, ఓటర్ల వివరాల పరిశీలనలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.ప్రజల హక్కులను పరిరక్షించడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో బలోపేతంగా పనిచేయాలని, ప్రజల ఆశీర్వాదంతో మరోసారి గులాబీ జెండా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రెపరెపలాడడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రంగారావు, బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఏలు,మాజీ డివిజన్ అధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు, మాజీ ఏరియా కమిటీ సభ్యులు,సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# 17 ఎకరాల భూదాన్ ల్యాండ్ సమస్యను పరిష్కరించండి... బండి రమేష్ కు వినతిపత్రం అందించిన లబ్ధిదారులు

### బాధితులకు న్యాయం జరిగేదాకా వారి పక్షాన నిలబడతానని బండి రమేష్ హామీ




**కూకట్ పల్లి, జూలై 17 (ప్రజా జ్యోతి) :** దశాబ్దాలుగా పరిష్కారం దొరకని భూదాన్ ల్యాండ్ సమస్యకు సహాయం చేసి 800 మంది లబ్దిదారులకు న్యాయం చేయాలని బాధితులు పీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని కలిసి అభ్యర్థించారు. మూసాపేట ఆంజనేయ నగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చిన బాధితులు, పలువురు స్థానిక రాజకీయ నాయకులు, ఐడిపియల్ ఉద్యోగుల అండతో సుమారు 17 ఎకరాల భూదాన్ భూమిని కబ్జా చేసి హక్కుదారులను బెదిరిస్తున్నారని, హైకోర్టు క్లియర్ డైరెషన్స్ ఉన్నప్పటికీ అధికారులు కూడా ఒత్తిళ్లకు లొంగి సమస్యపై దృష్టి పెట్టడం లేదని వాపోయారు. మీరు కల్పించుకొని న్యాయం చేయాలని రమేష్ కి విజ్ఞప్తి చేసి, వినతిపత్రం అందచేశారు. బాధితుల సమస్య పూర్వాపరాలు తెలుసుకున్న బండి రమేష్, వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య తక్షణం పరిష్కరించేందుకు చొరవచూపాలని కోరారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు ఎలాంటి అక్రమాలకు, ఒత్తిడులకు లొంగినా పై అధికారులకు పిర్యాదు చేస్తానని, బాధితులకు న్యాయం జరిగేదాకా వారి పక్షాన నిలబడతానని బండి రమేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, ఖలీమ్ ఖాన్, ఫాల్గుణ రావు, చందద్రావు, వాసు, నారాయణ, ఆంజనేయులు, రఘువీర్, మల్లికార్జున్, వాణి, కనకమ్మ వజ్రం, భూదాన్ ల్యాండ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# టిసిసి పాతబస్తీ అధ్యక్షుడిగా ఉత్తమ్ కొఠారి నియామకం



**హైదరాబాద్, జూలై 17 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టిసిసి) పాతబస్తీ అధ్యక్షుడిగా హరిబౌలి ప్రాంతానికి చెందిన ఉత్తమ్ కొఠారిని నియమించారు. టిసిసి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ అక్తర్ షరీఫ్ ఈ విషయాన్ని వెల్లడించారు. టిసిసి కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గత 15 ఏళ్లుగా శాంతి, జాతీయ సమైక్యత, మతసామరస్యం, ఉచిత ఆరోగ్య శిబిరాలు, నిరుపేదలు, మహిళలు, విద్యార్థుల సంక్షేమం కోసం ఉత్తమ్ కొఠారి సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కొఠారి మాట్లాడుతూ పాతబస్తీ అభివృద్ధి, విద్యార్థుల విద్యాభివృద్ధి, మురికివాడల సమస్యల పరిష్కారం, రోడ్లు, డ్రైనేజీ, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఆయనకు తెలంగాణ జైన్ సమాజ్, అగర్వాల్ సమాజ్, పాతబస్తీ యువజన, మహిళా సంఘాలు అభినందనలు తెలిపాయి.

# బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సు సన్నాహక సమావేశం



**ఉప్పల్,జులై 17,(ప్రజా జ్యోతి):** సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సు విజయవంతం చేయడానికి డాక్టర్ ఏఎస్ రావు నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "యూత్ డిక్లరేషన్" పేరుతో విద్యార్థులు, నిరుద్యోగ యువత కు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, తమ హక్కుల సాధన కోసం యువత పెద్ద సంఖ్యలో యువ సంగ్రామ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, నిరుద్యోగ యువత ఒక్కటై తమ గొంతును వినిపించే వేదికగా ఈ సభ నిలవనుందని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు, యువత, విద్యార్థులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమం ఇసుక డంపింగ్ పై చర్యలు తీసుకోవాలి

**శంషాబాద్ సాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్**
**శంషాబాద్ తహసిల్దార్ అమర్ లింగం గౌడ్ కు వినతి**




**రాజేంద్రనగర్, జూలై 17 (ప్రజా జ్యోతి)**
అక్రమం ఇసుక డంపింగ్ పై చర్యలు తీసుకోవాలని శంషాబాద్ సాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో కొందరు ఇసుక వ్యాపారులు అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి ఇసుక తీసుకువచ్చి డంపింగ్ చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం శంషాబాద్ మండల తహసిల్దార్ అమరలింగం గౌడ్ కు వినతిపత్రం అందించిన శంషాబాద్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎలాంటి ట్యాక్స్ కట్టకుండా ఇతర రాష్ట్రాల నుంచి జీరో బిల్ పై ఇసుకను అక్రమంగా తీసుకువచ్చి డంపు చేస్తున్నారన్నారు. అక్రమ వ్యాపారులు మంత్రాలయం, కొత్తకోట, రాజపూర్, జమ్మలమడుగు,కర్నూల్ నుండి ఫిల్టర్ తీసుకొని వచ్చి వ్యాపారం చేస్తున్నారన్నారు. ఇలాంటి ఘటనలు చేయడం వల్ల నిజంగా ప్రభుత్వానికి టాక్స్ కట్టి ఇసుక వ్యాపారం చేసే నిర్వాహకులకు ఇబ్బందులు తలుచుతున్నాయన్నారు. శంషాబాద్ లోనే దాదాపు 200 టన్నుల ఇసుక డంపు చేశారంటే వారు ఏ స్టైల్ లో వ్యాపారం చేస్తున్నారు అర్థం చేసుకోవచ్చున్నారు. అక్రమంగా డబ్బు చేసిన వారిని ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారన్నారు. ఇప్పటికైనా అక్రమంగా ఇసుక తీసుకువచ్చి డంపు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ సాండ్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన స్టేట్ గవర్నమెంట్ న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీం (జునూ) ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.



ఈ రోజు సెక్రటేరియట్లో స్టేట్ గవర్నమెంట్ న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీం ప్రారంభించిన రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనముల రేవంత్ రెడ్డి గారికి, మరియు గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ బట్టి విక్రమార్క గారికి, గౌరవ మంత్రివర్యులు వైద్య ఆరోగ్యశాఖ దామోదర రాజనర్సింహ గారికి, శ్రీ పొన్నం ప్రభాకర్ గారికి, ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు గారికి, టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస్ రావు గారికి ,ప్రధాన కార్యదర్శి బి శ్యాం కుమార్ గారికి యావత్ హైదరాబాద్ జిల్లా గెజిటెడ్ అధికారుల పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తూ, టీజీవో హైదరాబాద్ బ్రాంచ్ జిల్లా అధ్యక్షుడు ఎంబి కృష్ణ యాదవ్. కార్యదర్శి ఎంఏ ఖాదర్. ఆశన్న. రమణ. మహిళా అధ్యక్షురాలు ఎన్జీలరెడ్డి. డాక్టర్ క్రొత్త విద్యాసాగర్. తదితరులు పాల్గొన్నారు. యావత్ తెలంగాణ ఉద్యోగులు, పెన్షనర్లు, తమ కళ్ళల్లో వెలుగును, ఆశాజ్యోతి న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీం (జునూ) ప్రవేశం పట్ల హర్షం వ్యక్త పరిచారు.

# ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయం లో ఎల్ఓసీ లు అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జులై17,(ప్రజా జ్యోతి):** డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగాఅల్లం జేత్రూత (భర్త: అల్లం మాథ్యూస్ రెడ్డి), శ్రీ రామనాపురం కాలనీ, స్ట్రీట్ నెం. 4 నివాసికి ఎల్ఓసీ (లెటర్ అఫ్ క్రెడిట్ ) మంజూరు చేసి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులోకి యాక్సిస్ బ్యాంక్ సేవలు:

**బ్రాంచ్-2 ను ఆవిష్కరించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నల్లగండ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన యాక్సిస్ బ్యాంక్ నల్లగండ్ల బ్రాంచ్-2 ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై బ్యాంక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వేగంగా అభివృద్ధి చెందుతున్న నల్లగండ్ల ప్రాంతంలో ఆక్సిస్ బ్యాంక్ రెండవ బ్రాంచ్ ఏర్పాటు చేయడం స్థానికులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందించి ప్రజల ఆర్థిక అవసరాలకు తోడ్పాటునందించాలని బ్యాంక్ సిబ్బందికి కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ సర్కిల్ హెడ్ రవీంద్రనాథ్, క్లస్టర్ హెడ్ మధుసూదన్ గౌడ్, బ్రాంచ్ మేనేజర్ గడిరాజు కపర్తి, పురం విష్ణువర్ధన్ రెడ్డి, రాజ్ కుమార్,రవి యాదవ్, బ్యాంక్ అధికారులు, సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# దిలసుఖనగర్ లో మాంగళ్య షాపింగ్ మాల్ 32 వ శాఖ ఘన ప్రారంభం



**శేరిలింగంపల్లి, జూలై 17 (ప్రజాజ్యోతి):** 2012లో తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్, వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ వేగంగా విస్తరిస్తోంది. నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణను పొందిన మాంగళ్య, ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో తన ఉనికిని చాటింది. ఈ క్రమంలో దిలసుఖ్ నగర్ లో శాఖను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి ముఖ్య అతిథిగా హాజరై,జ్యోతి ప్రజ్వలన చేసి మాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి,అభిమానులతో సంతోషంగా మమేకమయ్యారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. రిబ్బన్ కటింగ్ అనంతరం నటి మీనాక్షి చౌదరి మాట్లాడుతూ...దిలసుఖ్ నగర్ ప్రజలు మాంగళ్య షాపింగ్ మాల్‌కు మంచి ఆదరణ అందిస్తారని నమ్మకం ఉంది. వారి ఆశీర్వాదాలతో ఈ మాల్ మరింత విజయవంతమవుతుంది" అని అన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు పుల్లూరు నరసింహ మూర్తి, కాసం నమశివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ....ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే అని తెలిపారు. మా స్వంత హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఆధునిక మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా డిజైన్ చేసి, వస్త్ర వ్యాపారంలో ముందంజలో కొనసాగుతున్నాం అని పేర్కొన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్‌లో మహిళలు, పురుషులు, యువత, పిల్లల కోసం తాజా ఫ్యాషన్ కలెక్షన్స్, అలాగే వివాహాలు, శుభకార్యాలకు ప్రత్యేకమైన భారీ వెడ్డింగ్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ మాల్ ప్రారంభంతో దిలసుఖ్ నగర్ ప్రజలు ఇకపై పెళ్లి షాపింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ ప్రాంతంలోనే నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు కొనుగోలు చేయవచ్చు. రూ.99 నుంచి ప్రారంభమై రూ.1 లక్ష వరకు ధరల శ్రేణిలో వస్త్రాలు అందుబాటులో ఉండటంతో పాటు, మాంగళ్య ఒక సంపూర్ణ ఫ్యామిలీ షాపింగ్ మాల్ గా ప్రత్యేక గుర్తింపు పొందింది. ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లో విజయవంతంగా కొనసాగుతున్న మాంగళ్య షాపింగ్ మాల్, రాబోయే రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల్లోనే 10 కొత్త ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, భవిష్యత్తులో తమిళనాడు రాష్ట్రానికి కూడా విస్తరించనున్నట్లు డైరెక్టర్లు తెలిపారు.

# ఓటర్ల జాబితా సవరణకు సమష్టిగా కృషి చేయాలి

**మున్సిపల్ కమిషనర్ యాదగిరి**
**ఎస్ఐఆర్‌పై ప్రత్యేక అవగాహన సమావేశం**



**చేవెళ్ల జూలై 17(ప్రజా జ్యోతి):** ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు నమోదు కావడంతో పాటు తప్పులను సవరించేందుకు చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు సమన్వయంతో పనిచేయాలని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో ఎస్ఐఆర్--ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, ఓటర్ల జాబితాలోని లోపాలను సరిదిద్దడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను పరిశీలించి సవరణ ప్రక్రియను 100 శాతం పూర్తి చేసేలా అందరూ సహకరించాలని కోరారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఓటర్ల జాబితా సవరణపై పలు సూచనలు చేశారు. అందరి సహకారంతో ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు శైలజ, కల్యాణి, మద్దెల శ్రీను, తాళ్లపల్లి నర్సింహులు, పెద్దోళ్ల దయాకర్, కృష్ణ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మీనాక్షి, మాధవి, మంగమ్మ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు దేవర వెంకట్‌రెడ్డి, ఆగిరెడ్డి, అనంతరెడ్డి, మంగలి బాలరాజ్, మున్సిపల్ మేనేజర్లు ఉమేందర్ సింగ్, వెంకటేష్, నరేందర్, బీఎల్‌వోలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జి నియామకాల్లో ప్రాధాన్యం ఇవ్వాలి

**కేంద్ర న్యాయశాఖ మంత్రికి తెలంగాణ న్యాయవాదుల వినతి**



**హైదరాబాద్, జూలై 17 (ప్రజా జ్యోతి):** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తుల నియామకాల్లో తెలంగాణకు చెందిన అర్హత, ప్రతిభ కలిగిన న్యాయవాదులకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్(టీజేఏఏ), ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్(ఎఫ్ఓఎల్పీ), ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్(ఐఎంఎల్ఏ) ప్రతినిధులు కేంద్ర న్యాయ, న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. టీజేఏఏ అధ్యక్షుడు అడ్వకేట్ జక్కుల వంశీ కృష్ణ ఆధ్వర్యంలో ఎఫ్ఓఎల్పీ అధ్యక్షుడు అడ్వకేట్ తల్లూరి దిలీప్ చౌదరి, ఐఎంఎల్ఏ తరఫున అడ్వకేట్ మర్రి ప్రకాశ్ రావు న్యూఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. హైకోర్టు న్యాయమూర్తుల సిఫారసులు, నియామకాలలో సామాజిక న్యాయాన్ని పాటిస్తూ ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, మహిళలకు చెందిన అర్హులైన న్యాయవాదులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం స్థానిక ప్రజలకు హక్కులు, అవకాశాలు, సముచిత ప్రాతినిధ్యం కల్పించడమేనని, తెలంగాణకు చెందిన అర్హులైన న్యాయవాదులకు న్యాయమూర్తులుగా అవకాశం కల్పించడం వల్ల న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని వివరించారు. అలాగే దేశంలోని ప్రతి రాష్ట్రంలో న్యాయవాదుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.500 కోట్ల అడ్వకేట్స్ వెల్ఫేర్ కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని, ప్రతి న్యాయవాదికి హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు అందించాలని, యువ న్యాయవాదులకు స్టైపెండ్ పథకాన్ని అమలు చేసి ఆర్థిక భద్రత కల్పించాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. వినతిపత్రంలో పేర్కొన్న అంశాలను పరిశీలిస్తామని కేంద్ర న్యాయ, న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ హామీ ఇచ్చినట్లు ప్రతినిధులు తెలిపారు.

# నాచారం డివిజన్ పటేల్ కుంట చెరువుకు మోక్షం

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి**



**ఉప్పల్,జులై17,(ప్రజాజ్యోతి):** నాచారం డివిజన్ ఎర్రగుంట్ల లోని పటేల్ కుంట చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు పనులు పూర్తి అయిన నేపథ్యంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చెరువు వద్ద పర్యటించడం జరిగింది.
ఈ సందర్భంగా స్థానిక బస్తీవాసులతో అలాగే నాయకులతో మాట్లాడుతూ తొందర్లోనే హెచ్ఎంటి నగర్ చెరువు వలే పటేల్ కుంట చెరువు కూడా సుందరీకరణ పనులు చేపడతామని శుభవార్త తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు సాయిజెన్ శేఖర్ మేడల మల్లికార్జున గౌడ్ మారయ్య శివకుమార్ యూసుఫ్ ప్రభాకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బీమా కింద రూ.2 లక్షల క్లెయిం అందజేత



**చేవెళ్ల జూలై 17(ప్రజా జ్యోతి):** ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన కింద ప్రమాదవశాత్తు మృతి చెందిన కమ్మెట గొల్లెగూడెం గ్రామానికి చెందిన గంగొల్ల శ్రీరామ్ కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల బీమా క్లెయిం డిమాండ్ డ్రాఫ్ట్‌ను యాక్సిస్ బ్యాంక్ అధికారులు అందజేశారు. యాక్సిస్ బ్యాంక్ చేవెళ్ల శాఖ మేనేజర్ ఎం. పాండురంగారెడ్డి, ఆపరేషన్స్ హెడ్ దినేష్, బీఎస్ఎం చంద్రకాంత్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు డీడీని అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రధానమంత్రి సురక్షా బీమా యోజనలో ఏడాదికి కేవలం రూ.20 ప్రీమియంతో ప్రమాద మరణానికి రూ.2 లక్షల బీమా రక్షణ లభిస్తుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రతా పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నీట్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

**చిల్కూర్ సాంఘిక సంక్షేమ గురుకులానికి విశేష ఫలితాలు 60 మందికి వైద్య విద్య అవకాశాలు**


CH Naga Chaitanya


G Srinivas

**మొయినాబాద్:జూలై 17( ప్రజా జ్యోతి)** చిల్కూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు 2026 నీట్ పరీక్షలో విశేష ప్రతిభ కనబరిచారు. కళాశాల నుంచి నీట్‌కు శిక్షణ పొందిన మొత్తం 110 మంది విద్యార్థుల్లో 60 మంది ఎంబీబీఎస్, బీఏఎంఎస్, బీహెచ్ఎంఎస్, బీవీఎస్సీ తదితర వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు అర్హత సాధించే స్థాయిలో మార్కులు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శౌరి రాజ్ తెలిపారు.
ఈ ఫలితాల్లో సిహెచ్ నాగచైతన్య 560 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలవగా, ఏ ప్రణీత్ 510 మార్కులు, జి శ్రీనివాస్ 505 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ఇతర విద్యార్థులు కూడా మెరుగైన మార్కులు సాధించి కళాశాల ప్రతిష్ఠను పెంచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శౌరి రాజ్ మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల అంకితభావమే ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారికి అండగా నిలిచిన తల్లిదండ్రులను, శిక్షణ అందించిన అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు. వైద్య విద్యలో చేరేందుకు అర్హత సాధించిన విద్యార్థులకు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, గురుకుల విద్యాసంస్థ మరిన్ని విజయాలను నమోదు చేయాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే మాటకు కట్టుబడి ఉంటాం

సమాచారం ఇవ్వకుండానే పదవులు పంపకంపై అసంతృప్తి

సైకిల్ కారు కాంగ్రెస్ వారికె పదవులు పంపకమా !

మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు సమాచారమే లేదు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామునాయక్

మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్





**బషీరాబాద్ జులై 17 ప్రజా జ్యోతి** పార్టీ బలోపేతం కోసం కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన నాయకులు కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాము నాయక్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీనివాస్, భాస్కర్, సత్యానందం, కోరారు. శుక్రవారం రోజు అశ్వినీ కాలేజీ నందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాటకు తాము కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. రెండు మూడు రోజుల నుంచి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టి పదవులపై ఒకరిపై ఒకరు వ్యక్తిగతంగా ఆరోపణలు చేసుకోవడం జరుగుతుంది. ఇట్టి విషయంపైనే మేము కూడా కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి పని పనిచేసినం, కాంగ్రెస్ జెండా మొయ్యడానికి ఎవరు రాలేకపోయారు అని అన్నారు ఏఎంసీ చైర్మన్, సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు పదవులు ఎంపికలో తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏళ్లు తరబడి పార్టీ కోసం పనిచేసిన నాయకులను పక్కనపెట్టి సైకిల్ కారు కాంగ్రెస్ పార్టీ, ఇతర పార్టీ నుంచి వచ్చిన వారికి పదవులు కట్టబెట్టడం సరైన విధానం కాదని వారు అన్నారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారిని గుర్తించి. పదవుల ఎంపికకు ముందు వారి అభిప్రాయాలు తీసుకోవాలని కోరారు. ఈ అసంతృప్తి వ్యక్తిగతమైనదే తప్ప పార్టీకి ఎలాంటి నష్టం కలిగించే ఉద్దేశం తమకు లేదని వారు స్పష్టం చేశారు. పార్టీ అభివృద్ధి బలోపాతం తమ లక్ష్యమని ఎమ్మెల్యే నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపోతం కావాలని ఆకాంక్షించారు. పార్టీ అధిష్టానం స్థానిక నాయకత్వం సీనియర్ నాయకుల సేవలను గుర్తించి తగిన ప్రాధాన్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మండలంలో ఎస్టి వారికి కూడా పదవుల పంపకాలు దృష్టిలో పెట్టుకొని ఎంపిక చేయాలని సూచించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా ఉండి మాకు సమాచారం లేదు ఇట్టి విషయంపై బాధగా ఉందని అన్నారు. ఇప్పుడు కొత్తగా పదవులు పొందిన వారు ఒక్క సమాచారం ఇవ్వలేకపోతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, మాజీ ఎంపిటిసి నరేష్ చౌహన్ భీమయ్య , శేఖర్ గౌడ్, హనుమంత్ రెడ్డి, శేఖర్, వీరేశం, మాణిక్ రాథోడ్, శ్రీనివాస్,దినేష్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఓ లతో కలిసి భోజనం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే.



**ఉప్పల్, జులై 17,(ప్రజాజ్యోతి):** హెచ్ఎంటి నగర్ డివిజన్ మరియు నాచారం డివిజన్లో ఎస్ఐఆర్ ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పొందేందు కు వీలుగా ఉప్పల్ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి నమస్తే హెచ్ఎంటి నగర్ మరియు నాచారం లోని పలు ప్రాంతాలలో సర్ ఎన్యుమరేషన్ ఫామ్ నింపేందుకు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయించటం జరిగింది. హెల్ప్ డెస్క్ ల పనితీరును పర్యవేక్షించారు. బి ఎల్ ఓ లను అడిగి ఎంత పెర్సెంట్ ఫామ్స్ ఇచ్చారు ఎంతమంది తిరిగి సబ్మిట్ చేశారు అని అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం బిఎల్వోలతోపాటు కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ మేడల మల్లికార్జున్ గౌడ్ మేకల ముత్యం రెడ్డి విటల్ యాదవ్ మారయ్య కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం

మెట్రో పిల్లర్‌ను ఢీకొన్న బైక్.. ఇద్దరు యువకులు మృతి





**కూకట్ పల్లి, జూలై 17 (ప్రజా జ్యోతి)** :కూకట్ పల్లి పరిధిలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన చోటుచేసుకుంది. వేగంగా వెళ్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి మెట్రో పిల్లర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లాకు చెందిన అఖిలేష్ యాదవ్ (24) కేపీహెచ్‌బీ కాలనీలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తూ హాస్టల్‌లో నివాసం ఉంటున్నాడు. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత తన స్నేహితుడు మహ్మద్ యునుస్ (26)తో కలిసి బైక్‌పై జేఎన్‌టీయూ నుంచి కూకట్‌పల్లి వైపు బయలుదేరారు. ఈ క్రమంలో కూకట్‌పల్లి భాగ్యనగర్ బస్‌స్టాప్ సమీపంలో మెట్రో పిల్లర్ నంబర్--746 వద్ద బైక్ ఒక్కసారిగా అదుపుతప్పి పిల్లర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడగా, అఖిలేష్ యాదవ్ ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన మహ్మద్ యునుస్‌ను స్థానికులు వెంటనే అంబులెన్స్‌లో సమీప ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే అతను కూడా మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇద్దరు యువకుల మృతితో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## కొత్తూరు డాక్టర్ దీప్తికి ఉత్తమ వైద్యాధికారి అవార్డు

అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి కొప్పి శెట్టి చేతుల మీదగా అందజేత



**కొత్తూర్ జులై 17 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండల ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి దీప్తికి ఉత్తమ వైద్యాధికారి అవార్డును అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి కొప్పి శెట్టి చేతుల మీదగా అవార్డును అందజేశారు. శుక్రవారం హైదరాబాద్లోని శివరాంపల్లి డిఎంహెచ్ఓ కార్యాలయంలో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ దీప్తికి బెస్ట్ అవార్డును అందజేశారు.ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల పట్ల సర్వే నిర్వహించి ఉత్తమ డాక్టర్ గా గుర్తించి.ముఖ్యంగా ఈ ప్రత్యేక సర్వేలో ప్రజల ఆదరణ,వైద్య నైపుణ్యం, రోగుల విశ్వాసాన్ని పరిగణనలోకి తీసుకుని డాక్టర్ దీప్తిని ఈ అవార్డుకు ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ స్వర్ణకుమారి,అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ పాపారావు, డిప్యూటీ డిఎంహెచ్వో విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం

తాండూర్ డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్



**బషీరాబాద్ జులై 17 ప్రజా జ్యోతి** ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం అత్యంత సురక్షితమని ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు సౌకర్యవంతంగా భద్రంగా చేరుకోవచ్చని తాండూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం తాండూర్ నుంచి సేడం వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన సందర్భంగా ఆయన ప్రయాణికులతో మాట్లాడారు ప్రజలు వ్యక్తిగత వాహనాల కంటే ఆర్టీసీ బస్సులను వినియోగించడం వల్ల ప్రమాదాల అవకాశాలు తగ్గడమే కాకుండా తక్కువ ఖర్చుతో సురక్షితంగా ప్రయాణించవచ్చని అన్నారు. ఆర్టీసీ ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని బస్సులను ఎక్కేటప్పుడు తనిఖీ చేస్తూ సాంకేతికంగా సక్రమ స్థితిలో ఉంచుతున్నామని తెలిపారు ప్రయాణికులకు మరుగైన సేవలు అందించడమే ఆర్టీసీ నిరంతర కృషి చేస్తుందని ప్రజలకు అధిక సంఖ్యలో ఆర్టిసి బస్సులను వినియోగించి సమస్త అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రయాణికులు అందిస్తున్న ఆర్టీసీకి అందిస్తున్న సేవలు అభినందిస్తూ, సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణానికి ఆర్టీసీ బస్సులే ఉత్తమమని అభిప్రాయ వ్యక్తం చేశారు. తాండూరు నుండి బషీరాబాద్ మీదిగా గుల్బర్గా కు ఆర్టీసీ బస్సు వేయాలని ఆలోచించడం జరుగుతుందని పేర్కొన్నారు

## ప్రత్యేక గోల్డ్ లోన్ బ్రాంచ్ లను విస్తరించే దిశగా పీరమల్ ఫైనాన్స్

**సోమాజిగూడ,జులై17(ప్రజాజ్యోతి) :** పీరమల్ కంపెనీ కనబరిచిన ఆర్థిక పనితీరుపై పీరమల్ ఫైనాన్స్ ప్రతినిధులు మాట్లాడుతూ భారతదేశంలోని అగ్రశ్రేణి ఎన్‌బీఎఫ్‌సీల లో పీరమల్ ఫైనాన్స్ అత్యంత యువ (ఇటీవలి) సంస్థల్లో ఒకటైనప్పటికీ, దేశవ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 60 లక్షల మంది వినియోగదారులకు సేవలందించే బలమైన, విస్తృతమైన రిటైల్ సేవల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకోగలిగాం," అని అన్నారు. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో సంస్థ ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసిందన్నారు. కంపెనీ దేశవ్యాప్తంగా 26 రాష్ట్రాల్లోని 607 నగరాలకు తన కార్యకలాపాలను విస్తరించి, మొత్తం 780 బ్రాంచిలను నిర్వహిస్తోందన్నారు. ఇదే సమయంలో, కస్టమర్ బేస్ గత ఏడాదితో పోలిస్తే 24 శాతం పెరిగి 60 లక్షలకు చేరుకోవడంతో, దేశవ్యాప్తంగా కంపెనీ తన ఉనికిని మరింత బలోపేతం చేసుకుందన్నారు. గోల్డ్ లోన్ విభాగం కంపెనీకి కీలక వృద్ధి రంగంగా కొనసాగుతోందని పీరమల్ ఫైనాన్స్ పేర్కొంది. 27 ఆర్థిక సంవత్సరంలో తొలి త్రైమాసికంలోనే కంపెనీ రూ. 6 కోట్ల విలువైన గోల్డ్ లోన్‌లు పంపిణీ చేసిందన్నారు. గోల్డ్ లోన్ వ్యాపారాన్ని మరింత విస్తరించే రెండో దశ ప్రణాళికలో భాగంగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా సుమారు 200 ప్రత్యేక గోల్డ్ లోన్ బ్రాంచిలను ప్రారంభించాలని కంపెనీ యోచిస్తోందన్నారు

## ఓటర్ల జాబితా సవరణకు సమష్టిగా కృషి చేయాలి

నిజమైన ఓటర్లకు అన్యాయం జరగవద్దు

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్



**కొత్తూరు జులై 17 (ప్రజా జ్యోతి)** ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు నమోదు కావడంతో పాటు తప్పులను సవరించేందుకు చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను విజయవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్ కోరారు. ఎస్ఐఆర్--ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్ మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం,ఓటర్ల జాబితాలోని లోపాలను సరిదిద్దడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను పరిశీలించి సవరణ ప్రక్రియను 100 శాతం పూర్తి చేసేలా అందరూ సహకరించాలని ఆయన కోరారు.ఓటర్ల జాబితా సవరణపై పలు సూచనలు చేశారు.

# భూమి కోల్పోయిన రైతులకు పారదర్శకంగా ప్లాట్ల కేటాయింపు



**షాబాద్ జులై 17 (ప్రజాజ్యోతి )** భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం పూర్తి న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటోందని చేవెళ్ల ఆర్డీవో పార్థ సింహారెడ్డి తెలిపారు. శుక్రవారం షాబాద్ మండలంలోని సీతారాంపూర్ గ్రామంలో భూనిర్వాసితులతో సమావేశం నిర్వహించి, అనంతరం షాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో లాటరీ విధానంలో ప్లాట్ల కేటాయింపు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, భూములకు సంబంధించిన పరిహారంతో పాటు బోర్లు, కట్టడాలు, ఇతర నిర్మాణాల పరిహారంలో అధిక భాగం ఇప్పటికే చెల్లించామని తెలిపారు. మిగిలిన నిర్మాణాల విలువను సంబంధిత శాఖలు అంచనా వేసి నివేదికలు అందించిన వెంటనే చెల్లింపులు పూర్తి చేస్తామని చెప్పారు.

రైతులు, గ్రామ సర్పంచులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రైతులకు కేటాయించే 121 గజాల ప్లాట్ల విషయంలో మిగిలిన విస్తీర్ణంపై కూడా తగిన నిర్ణయం తీసుకుని పారదర్శకంగా కేటాయింపులు చేపడతామని వివరించారు. భూనిర్వాసితులకు కేవలం ప్లాట్లు మాత్రమే కాకుండా రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీటి సదుపాయం వంటి అన్ని మౌలిక వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని హామీ ఇచ్చారు. ప్లాట్ల కేటాయింపులో పూర్తి పారదర్శకత పాటిస్తూ లాటరీ విధానాన్ని అమలు చేస్తున్నామని, ఒకటి కంటే ఎక్కువ ప్లాట్లు పొందే వారికి సాధ్యమైనంత వరకు ఒకే ప్రాంతంలో ప్లాట్లు వచ్చేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని తెలిపారు. లేఔట్ రూపకల్పనలో నల్లమట్టి, నీరు నిలిచే ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుని మార్పులు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి రైతుకు అనుకూలమైన స్థలం దక్కేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. బోర్లు, చెట్ల పరిహారం ఇంకా అందని రైతులకు కూడా త్వరలోనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్లాట్లకు అవసరమైన వాటర్ కనెక్షన్ల అంచనాలు ఈ వారంలో సిద్ధం చేసి పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, రైతుల సూచనలను పరిగణనలోకి తీసుకుని 60 గజాల ప్లాట్ల కేటాయింపును కూడా లాటరీ విధానంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. అధికారుల హామీలపై రైతుల ఆగ్రహం సీతారాంపూర్ గ్రామ పంచాయతీ వద్ద జరిగిన సమావేశంలో భూనిర్వాసిత రైతులు అధికారులను నిలదీశారు. "నాలుగురు ఆర్డీవోలు, నాలుగురు ఎమ్మార్వోలు, నాలుగురు కలెక్టర్లు మారారు. ఒక ముఖ్యమంత్రి కూడా మారారు. కానీ మా సమస్య మాత్రం పరిష్కారం కాలేదు" అంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అవసరాల కోసం భూములు ఇచ్చి ఎన్నో సంవత్సరాలు గడిచినా, ప్లాట్ల కేటాయింపు, బోర్లు, చెట్ల పరిహారం, పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాల హామీలు ఇప్పటికీ పూర్తిగా అమలు కాలేదని ఆరోపించారు. అధికారులు మారినప్పుడల్లా హామీలు మాత్రమే ఇచ్చారని, సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయని వాపోయారు. "మాకు భూసేకరణకు సంబంధించిన అన్ని పరిహారాలు అందే వరకు ప్లాట్లు వద్దు" అంటూ రైతులు స్పష్టం చేశారు. గ్రామం నుంచి రెవెన్యూ అధికారులను వెళ్లిపోవాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అధికారులు షాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో లాటరీ ద్వారా ప్లాట్ల కేటాయింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సీతారాంపూర్ సర్పంచ్ మాధవి, మల్లారెడ్డిగూడ సర్పంచ్ సబిత గోవర్ధన్ రెడ్డి, లక్ష్మారావుగూడ సర్పంచ్ శ్రీరంగపురం కుమార్, పోలారం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పోతుగల్ సర్పంచ్ నర్సింలు, సంబంధిత అధికారులు, భూనిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

# దళిత రైతు భూమి ఆక్రమణపై డీఎస్పీకి ఫిర్యాదు

**బాధితుడిపైనే కేసు నమోదు అన్యాయం -- ఎస్సై సస్పెన్షన్, స్వతంత్ర విచారణకు సంఘాల డిమాండ్**



**పరిగి, జూలై 17 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పూడూరు మండలం సోమనగుర్తి గ్రామానికి చెందిన దళిత రైతు జైదుపల్లి నర్సిములు పట్టా భూమిని ఏస్ టైర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆక్రమించిందని ఆరోపిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, అంబేద్కర్ సంఘం, గిరిజన సంఘం, అవాజ్ సంఘాల నాయకులు శుక్రవారం పరిగి డీఎస్పీ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. సర్వే నెం.120లోని సుమారు 30 గుంటల భూమిని కంపెనీ అక్రమంగా ఆక్రమించిందని వారు ఆరోపించారు. భూ ఆక్రమణపై చర్యలు తీసుకోవాల్సిన స్థానిక పోలీసులు బాధిత రైతుపైనే ఎఫ్ఐఆర్ నెం.156/2026 నమోదు చేయడం తీవ్ర అన్యాయమని సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ఎస్సై భరత్ రెడ్డి వ్యవహారశైలిపై వచ్చిన ఆరోపణలను దృష్టిలో ఉంచుకుని ఆయనను తక్షణమే సస్పెండ్ చేసి స్వతంత్రంగా శాఖాపరమైన విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా భూ ఆక్రమణ ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి, దళిత రైతుకు న్యాయం చేయడంతో పాటు బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా, కార్మిక, దళిత, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాలతో జాగ్రత్త ఉండాలి

**రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఏఎస్ఐ**



**బషీరాబాద్ జూలై 17 ప్రజా జ్యోతి** రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త ఉండాలని బషీరాబాద్ ఏఎస్ఐ నారాయణ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ వెనకాల భాగంలో ఆటో డ్రైవర్ జీపు డ్రైవర్ స్థానిక ప్రజలకు రోడ్డు భద్రతపై సైబర్ నేరగాలతో జాగ్రత్త ఉండాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఏఎస్ఐ నారాయణ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త ఉండాలి ఓటిపితో మీ అకౌంట్లో డబ్బులు మొత్తం సైబర్ నేరగాళ్లు తీసుకోవడం జరుగుతుంది ఎవరికి ఓటిపి చెప్పొద్దని సూచించారు. చిన్నపిల్లలకు మొబైల్ ఇవ్వొద్దని పేర్కొన్నారు. బ్యాంకు మేనేజర్ల మని లింకు ఓపెన్ చేయండి అని చెప్పడం జరుగుతుంది అటువంటి వాటిలో మోసాలు ఎక్కువ జరుగుతాయి కాబట్టి ఎటువంటి లింకులు ఓపెన్ చేయద్దని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని. అతివేగంగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు ఎలిమెంట్ ధరించాలని నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి మద్యం సేవించి వాహనాలు నడపరాదు డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ పూర్తిగా నివారించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాఘవులు, కానిస్టేబుల్ తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొని వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలను వివరించి సురక్షిత ప్రయాణం కోసం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అవగాహన కల్పించారు ఆటో జీప్ డ్రైవర్లు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన కోసం సమాజంలో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది




**కోడంగల్ జూలై 17 ప్రజా జ్యోతి న్యూస్** : మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం ప్రతి విద్యార్థి విజయానికి తొలి అడుగని, ప్రతి విద్యార్థి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సమాజంలో చైతన్యం తీసుకురావాలని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డిఎస్పి పుష్పల్ కుమార్, ఎస్సై జివి. సత్యనారాయణ లు అన్నారు. కోడంగల్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూన్ 26న నిర్వహించిన అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవంలో పాల్గొన్న విజేతలకు పతకాలు, ప్రశంస పత్రాలను అందజేశారు. జూన్ 29న నర్సింగ్ కళాశాలలో అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును, కుటుంబాల ఆనందాన్ని, సమాజ ప్రశాంతతను దెబ్బతీసే మహమ్మారి వంటివి అన్నారు. ఒకసారి వాటికి బానిసైతే బంగారం లాంటి జీవితం నాశనం అవుతుందన్నారు. విద్యార్థులు జీవిత లక్ష్యంపై దృష్టి సరించి, వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. సర్టిఫికెట్ కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాదని, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం సమాజంలో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత కు ప్రతీక అన్నారు.

# యాలాలలో సంచలనం..

**స్వామీజీ ఆశ్రమంలో గంజాయి సాగు గుట్టురట్టు..!**

**టాస్క్ ఫోర్స్ దాడుల్లో 25 గంజాయి మొక్కలు, ఎండు గంజాయి స్వాధీనం**

**ఆశ్రమంలో స్వామీజీతో పాటు మాతాజీ నివాసం.. కేసు నమోదు దిశగా విచారణ**

**వికారాబాద్ జిల్లా, తాండూరు నియోజకవర్గం:**



**యాలాల్ జులై 17 ప్రజా జ్యోతి** యాలాల మండలంలో ఓ స్వామీజీ ఆశ్రమంలో గంజాయి సాగు జరుగుతున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించగా సంచలన విషయాలను వెలుగులోకి వచ్చాయి. గోవిందరావుపేట శివారులో ఉన్న స్వామీజీ ఆశ్రమంపై శుక్రవారం టాస్క్ ఫోర్స్ సీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో సుమారు 25 గంజాయి మొక్కలతో పాటు ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఆశ్రమంలో స్వామీజీతో పాటు ఓ మాతాజీ నివాసం ఉంటున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ దాడుల్లో తాండూరు రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, టౌన్ సీఐ పరమేశ్వర్, ఎక్సైజ్ ఎస్సై నిజాముద్దీన్, యాలాల ఎస్సై విఠల్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తదితర అధికారులు పాల్గొని సంఘటన స్థలంలో పంచనామా నిర్వహించారు. స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్కలు, ఎండు గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకుని, ఆశ్రమంలో గంజాయి సాగు ఎలా జరిగింది? ఇందులో మరెవరైనా ప్రమేయం ఉందా? అనే కోణంలో లోతుగా దర్యాప్తు చేపట్టారు. సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# పరిగి అభివృద్ధికి పోలీస్ మౌలిక వసతులపై ఎమ్మెల్యే టీఆర్ఆర్ ప్రత్యేక వినతి

**డీజీపీ సి.వి. ఆనంద్‌ను కలిసి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మహమ్మదాబాద్--చౌడాపూర్ పోలీస్ స్టేషన్లు, ఎస్‌డీపీఓ కార్యాలయ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించిన డా. టి. రామ్మోహన్ రెడ్డి**



**పరిగి/హైదరాబాద్, జూలై 17 (ప్రజాజ్యోతి):** పరిగి నియోజకవర్గంలో పోలీస్ సేవలను మరింత బలోపేతం చేసి ప్రజలకు వేగవంతమైన భద్రతా సేవలు అందించేందుకు ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ఐఆర్) డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి రాష్ట్ర నూతన డీజీపీ సి.వి. ఆనంద్ ను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం పరిగి నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలపై లిఖితపూర్వక వినతిపత్రాలను సమర్పించారు. పరిగి మున్సిపాలిటీలో పెరుగుతున్న వాహనాల రద్దీ, ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే నూతనంగా ఏర్పడిన మహమ్మదాబాద్ మండలంలో పూర్తి స్థాయి పోలీస్ స్టేషన్, చౌడాపూర్ మండలంలో పోలీస్ స్టేషన్ లేదా అవుట్‌పోస్ట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పరిగి ఎస్‌డీపీఓ కార్యాలయం--నివాస భవన నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేసేలా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని డీజీపీని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు సత్వర పోలీస్ సేవలందించేందుకు ఈ ప్రతిపాదనలు దోహదపడతాయని ఎమ్మెల్యే వివరించారు.

ఈ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని డీజీపీ సి.వి. ఆనంద్‌ను ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి కోరారు.

# రైతులకు ఉచితంగా పత్తి విత్తనాల పంపిణీ




**తాండూరు జులై 17 ప్రజా జ్యోతి:-** తాండూరు మండలం బిజ్వార్,బొంకూర్ గ్రామాలకు చెందిన రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా ఉచితంగా ప్రత్తి విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా తాండూరు మండల వ్యవసాయ అధికారి కొమురయ్య మాట్లాడుతూ రైతులకు మిషన్ ఫర్ కాటన్ (కపాస్ కాంతి) పథకం ద్వారా మంజూరైన పత్తి విత్తనాలను తాండూర్ మండలంలో అత్యధికంగా పత్తి సాగు చేసే గ్రామాల రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాశి స్విఫ్ట్ అనే రకము సుమారు 288 ప్యాకెట్లు రావడం జరిగిందన్నారు ఈ పథకం కింద ప్రత్తి సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉన్న బొంకూర్, బిజ్వార్ గ్రామాలను ప్రత్యేకంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్రత్తి పంట దిగుబడి విస్తీర్ణం పెంచడమే ఈ స్కీము యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.ప్రత్తిలో వాడే వివిధ రకాల పురుగు మందులు కూడా 50 శాతం మేరకు సబ్సిడీ కింద ఈ రైతులకి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లు సుమ, శ్రీకాంత్, రఘువంషి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# అధిక దిగుబడుల కోసమే మామిడి తోటల పునరుద్ధరణ

**ఉద్యాన శాఖ అధికారులు సురేష్, అరుణ, నవీన**

**మామిడి తోటలో పెంపకంపై రైతులకు అవగాహన**

**పునరుద్ధరించిన తోటలకు హెక్టారుకు రూ. 24 వేల సబ్సిడీ**



**యాచారం, జులై 17 (ప్రజాజ్యోతి):** మామిడి తోటల రైతులకు డివిజన్ ఉద్యాన శాఖ అధికారుల ఆధ్వర్యంలో యాచారంలోని మామిడి తోటల్లో మామిడి తోటల పెంపకం, తోటల పునరుద్ధరణ, లాభాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కొమ్మల కత్తిరింపు పాటించడంతో తెగులు, పురుగులు ఆశించకుండా సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. కాయల కోత పూర్తయిన వెంటనే కొమ్మల కత్తిరింపు ప్రక్రియను చేపట్టాలన్నారు. ఎండు పుల్లలు, తెగుళ్లు, చెట్ల బెరడు ఎండిపోవడం, గుబురుగా ఉండడం వీటన్నిటి వల్ల దిగుబడి తగ్గుతుందన్నారు. అధిక దిగుబడినిచ్చేలా చేయడమే మామిడి తోటల పునరుద్ధరణ అని చెప్పారు. పునరుద్ధరించిన చెట్లకు సెప్టెంబర్ జనవరి మాసాల్లో 2 కిలోల యూరియా, 5 కిలోల సూపర్ ఫాస్ట్ ఫైట్, 1.5 కిలోల పొటాష్ ఎరువులను రెండు సమభాగాలుగా చేసి 150 కిలోల కంపోస్ట్ ఎరువులను ఉపయోగించాలన్నారు. మార్చి, ఏప్రిల్, మే, జూన్ మాసాల్లో చిగుళ్ళు బాగా పెరుగుతాయని తద్వారా ఆశించిన లాభదాయకమైన ఉత్పాదకత లభిస్తుందన్నారు. రెండేళ్ల అనంతరం పునరుద్ధరించిన చెట్లకు దిగుబడి క్రమంగా పెరుగుతుందన్నారు. పునరుద్ధరించిన తోటలకు ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ద్వారా 1 హెక్టారుకు రూ. 24 వేలు రైతులకు సబ్సిడీ గా అందిస్తుందన్నారు. డిహెచ్ఎస్ఓ సురేష్, ఏడిహెచ్ అరుణ, ఉద్యాన శాఖ అధికారి నవీన, రైతులు పాల్గొన్నారు.

# సర్పంచుల హక్కుల సాధనకై కృషి

**సర్పంచుల సంఘం శంషాబాద్ మండలం అధ్యక్షుడు కట్కూరు కోటేశ్వర్ గౌడ్**

**శంషాబాద్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక**



**రాజేంద్రనగర్, జూలై 17 (ప్రజా జ్యోతి)** సర్పంచుల హక్కుల సాధన కొరకు నిరంతరం కృషి చేస్తానని శంషాబాద్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు కట్కూరు కోటేశ్వర్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సర్పంచుల సంఘం అధ్యక్షునిగా శు క్రవారం సర్పంచులు అందరూ ఏకగ్రీవంగా పాలమాకుల సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక సర్పంచ్ కి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో మండలంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసి అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానన్నారు. సర్పంచులకు ప్రభుత్వం నుంచి రావలసిన హక్కుల సాధన కొరకై సర్పంచులకు అండగా ఉండి పోరాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గడ్డం శేఖర్ యాదవ్, ఎలుగని ప్రభాకర్ గౌడ్, బిక్షపతి, రాంగోపాల్,మల్చలం లక్ష్మి లింగం, బిక్య నాయక్, రవి నాయక్, రవీందర్ నాయక్,మౌనిక ఆంజనేయులు,కత్తుల సుభాష్,బిక్షపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 15 ఏళ్లగా కాంగ్రెస్ జెండా మోసం

**ఏఎంసీ వైస్ చైర్మన్ బీసీకి ఇవ్వాలి**

**బద్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరేందర్**



**బషీరాబాద్ జులై 17 ప్రజా జ్యోతి** తాను గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ పార్టీ జెండా మోస్తున్నానని పార్టీ బలోపోతానికి కృషిచేసిన అని బద్లపూర్ గ్రామానికి చెందిన నరేందర్ తెలిపారు. 2013కాశీం పూర్ గ్రామ పంచాయతీ సర్పంచిగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా మాఅమ్మ గెలుపొందడం జరిగింది. ప్రజా ఆదరణతో ప్రజాసేవ కొనసాగిస్తున్నానన్నారు నీపారుదల సంఘంలో మూడుసార్లు వైస్ చైర్మన్, 2006 ఒక్కసారి అధ్యక్షుడిగా ఎన్నికై రైతులకు సేవలు అందించినట్లు పేర్కొన్నారు.2023 శాసనసభ ఎన్నికల్లో బుయ్యాన్ని మనోహర్ రెడ్డి, విజయానికి పార్టీ తరఫున కష్టపడి పని చేశామని పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు సముచిత గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. బషీరాబాద్ ఏఎంసీ చైర్మన్ పదవి ఏసి రిజల్ట్స్ కావడంతో ఏఎంసి వైస్ చైర్మన్ , సొసైటీ వైస్ చైర్మన్ పదవిని బీసీ వర్గానికి చెందిన తన కేటాయించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డినివిజ్ఞప్తి చేశారు. పార్టీ కోసం ఎన్నో ఏళ్లగా సేవలందిస్తున్న నాయకులు కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పించాలని నరేందర్ కోరారు.

# 12 సంవత్సరాలుగా ప్రజాసేవలో యువనాయకుడు శ్రీనివాస్

**బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి**



**బషీరాబాద్ జులై 17 ప్రజా జ్యోతి** గత 12 సంవత్సరాలుగా ప్రజాసేవలో చురుకుగా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీకి బలోపేతానికి కృషి చేస్తున్న యువ నాయకుడు శ్రీనివాస్ కు బషీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కష్టకాలంలో పార్టిజెండాను మోస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుండి, తన సొంత ఖర్చుతో ముసలివారికి కర్రలు, విద్యార్థులకు బుక్స్ ,పెన్నులు, తనకు తోచినటువంటి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ చేస్తున్నడంతో ప్రజల ఆదరణ సేవా కార్యక్రమంలో ముందుంటున్నాడు. యువ నాయకుడు శ్రీనివాస్ కు తగిన గుర్తింపుగా బషీరాబాద్ మార్కెట్ కమిటీ ఎస్సీ రిజర్వుడు అయింది కాబట్టి పదవి ఇవ్వాలని కోరారు. ప్రజల్లో మంచి పేరు సేవా దృక్పథం, పార్టీ పట్ల అంకితభావం కలిగి ఆయనకు ఈ అవకాశం కల్పిస్తే పార్టీ మరింత బలపోతమవుతుందని పేర్కొన్నారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన నాయకుడు సముచిత ప్రాధాన్యత కల్పించాలని యువ నాయకుడు శ్రీనివాస్ కు బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించేలా ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు.

# అపోహాలకు చెక్.. ఆత్మవిశ్వాసానికి 'హర్ వాయిస్'

**యుక్తవయసు బాలికల్లో అవగాహన పెంపునకు వాయిస్--4 ప్రత్యేక కార్యక్రమం**

**రుతుక్రమ ఆరోగ్యం, హక్కులు, నాయకత్వంపై శిక్షణ**



**చేవెళ్ల జూలై 17(ప్రజా జ్యోతి):** యుక్తవయసు బాలికల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక అవగాహన పెంపొందించేందుకు వాయిస్--4 సంస్థ నిర్వహిస్తున్న 'హర్ వాయిస్' కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తోంది. అట్టడుగు వర్గాలకు చెందిన బాలికలకు జీవన నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, హక్కులపై అవగాహన కల్పిస్తూ వారిని ధైర్యంగా నిర్ణయాలు తీసుకునేలా తీర్చిదిద్దుతోంది. చేవెళ్లలోని మహాత్మా జ్యోతిబా ఫూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో నిర్వహించిన శిక్షణలో 206 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. పది రోజుల పాటు నిర్వహించే 'పరిచయ్' మాడ్యూల్లో యుక్తవయసులో జరిగే శారీరక, మానసిక మార్పులు, రుతుక్రమ ఆరోగ్యం, ప్రాథమిక హక్కులు, హింస నుంచి రక్షణ, లింగ సమానత్వం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. చర్చలు, ఆటలు, గ్రూప్ కార్యకలాపాల ద్వారా విద్యార్థినుల్లో సంకోచాన్ని తొలగిస్తూ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసేలా ప్రోత్సహిస్తున్నారు. 2024--25లో 6,178 మందికిపైగా బాలికలు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందినట్లు సంస్థ తెలిపింది. కార్యక్రమం అనంతరం రుతుక్రమంపై సానుకూల అవగాహనలో 53.3 శాతం, యుక్తవయసుకు సంబంధించిన అవగాహనలో 141 శాతం, హక్కులపై అవగాహనలో 44.5 శాతం పెరుగుదల నమోదైందని వెల్లడించింది. వాయిస్--4 వ్యవస్థాపకురాలు అనూష భరద్వాజ్ మాట్లాడుతూ.. కౌన్సిలర్లతో ఏర్పడిన విశ్వాస బంధం వల్ల బాలికలు తమ సందేహాలను నిర్భయంగా పంచుకుంటున్నారని తెలిపారు. రుతుక్రమం వంటి అంశాలపై ఉన్న అపోహలు, సంకోచాలను తొలగించడంలో 'హర్ వాయిస్' కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఇప్పటివరకు 3.5 లక్షల మందికిపైగా బాలికలు, బాలురు, యువత జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడంలో సంస్థ విజయవంతమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గీతాంజలి, ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలతోనే ఉజ్వల భవిష్యత్

**డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కాంచన లత**

**విద్యతో పాటు నైపుణ్యాలు అవసరమేనన్న వక్త ఎం ఏ మాలిక్**

**చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం**







**చేవెళ్ల జూలై 17(ప్రజా జ్యోతి):** విద్యార్థులు డిగ్రీ పూర్తి చేయడమే లక్ష్యంగా కాకుండా పోటీ పరీక్షలకు సిద్ధమై ఉన్నత ఉద్యోగాలు సాధించే దిశగా అడుగులు వేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చేవెళ్ల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా. చి. కాంచనలత పిలుపునిచ్చారు. కళాశాలలో నిర్వహించిన పోటీ పరీక్షల అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రత్యేక ఉపన్యాసాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. ప్రత్యేక వక్త ప్రొఫెసర్ ఎం.ఏ. మాలిక్ మాట్లాడుతూ.. యూపీఎస్సీ, టీజీపీఎస్సీ, బ్యాంకింగ్, ఎస్ఎస్సీ, ఆర్ఆర్బీ, ఆర్బీఐ తదితర పోటీ పరీక్షల ద్వారా లభించే ఉద్యోగ అవకాశాలను వివరించారు. ఆంగ్ల భాషపై పట్టు, కంప్యూటర్ నైపుణ్యాలు పెంపొందించుకోవడం విజయానికి కీలకమని చెప్పారు. ప్రతిరోజూ ఆంగ్లాన్ని వినడం, చదవడం, మాట్లాడడం, రాయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష విధానాన్ని వివరించిన ఆయన.. డిగ్రీ దశ నుంచే క్రమశిక్షణతో సిద్ధమైతే ఐఏఎస్ వంటి అత్యున్నత సేవలను సాధించవచ్చన్నారు. విజయం కుటుంబ నేపథ్యంపై ఆధారపడదని, లక్ష్యం, పట్టుదల, నిరంతర సాధన, ఆత్మవిశ్వాసమే విజయానికి మూలమని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమం విద్యార్థుల్లో పోటీ పరీక్షలపై అవగాహనతో పాటు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగే స్ఫూర్తిని నింపింది. వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా. ఎం. రమేష్‌బాబు మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధి, క్రమశిక్షణ కూడా అవసరమన్నారు. ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధమవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలపై అల్వాల్ ట్రాఫిక్ పోలీసులఉక్కుపాదం..
# కనాజిగూడ-- అల్వాల్ మార్గంలో ప్రత్యేక డ్రైవ్

**అల్వాల్, జూలై 17 ప్రజా జ్యోతి** అల్వాల్ మల్కాజిగిరి కమిషనరేట్ పోలీస్ కమిషనర్ శ్రీమతి బి. సుమతి ఐపీఎస్ గారు, డీసీపీ ట్రాఫిక్-1 రాహుల్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం కనాజిగూడ నుంచి ఆల్వాల్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర "రోప్ ఆపరేషన్"లో భాగంగా ప్రత్యేక ఆక్రమణల తొలగింపు డ్రైవ్‌ను నిర్వహించారు. రహదారులపై ట్రాఫిక్ రద్దీని తగ్గించి, పాదచారుల భద్రతను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక చర్యలు చేపట్టారు.
ఈ డ్రైవ్‌కు త్రిముల్‌ఘెర్రీ ట్రాఫిక్ ఏసీపీ శ్రీ జి. శంకర్ రాజు నాయకత్వం వహించగా, ఎంఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి, ఆల్వాల్ ట్రాఫిక్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. పవన్ కుమార్ రెడ్డి, ఎస్ఐలు శ్రీ కిషోర్, శ్రీ రాజశేఖర్, ఆల్వాల్ లా అండ్ ఆర్డర్ పోలీసు సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, ఎంఎంసీ అధికారులు పాల్గొన్నారు.ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఫుట్‌పాత్‌లు, రహదారుల క్యారేజ్‌వేలపై చాలా కాలంగా ఉన్న అక్రమ ఆక్రమణలు, అనధికార నిర్మాణాలు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న అడ్డంకులను సంయుక్త బృందం తొలగించింది. ఈ చర్యలతో వాహనాల రాకపోకలు మరింత సాఫీగా సాగడంతో పాటు పాదచారులకు సురక్షితమైన మార్గం అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఫుట్‌పాత్‌లు లేదా రహదారులను ఆక్రమించిన వారిపై



చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటువంటి ఆక్రమణలు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగించడమే కాకుండా, పాదచారుల ప్రాణ భద్రతకు కూడా ముప్పుగా మారుతాయని పేర్కొన్నారు. ఆల్వాల్ ట్రాఫిక్ పోలీసులు ప్రజలు, దుకాణదారులు, వీధి వ్యాపారులు మరియు స్థానిక నివాసితులు రహదారులు, ఫుట్‌పాత్‌లను ఆక్రమణల రహితంగా ఉంచేందుకు పోలీసు శాఖ, ఎంఎంసీ అధికారులకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా స్థలాలను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, అందరూ సహకరిస్తే సురక్షితమైన, ట్రాఫిక్‌కు అనుకూలమైన వాతావరణాన్ని నెలకొల్పవచ్చని అధికారులు తెలిపారు.

# కృష్ణానగర్ రోడ్డు పనులపై మాజీ రాజ్ జితేందర్ నాథ్ హామీ



**అల్వాల్, జూలై 17 ప్రజా జ్యోతి** కృష్ణానగర్ కాలనీలో కొత్త రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభానికి సంబంధించి స్థానిక నివాసితుల విజ్ఞప్తి మేరకు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ శుక్రవారం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణానికి సంబంధించిన అంశాలపై స్థానికులతో సమావేశమై వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. రోడ్డు పనుల సందర్భంగా విద్యుత్ స్తంభాలు, తాగునీటి పైప్‌లైన్లు, భూగర్భ మురుగునీటి (యూజీడీ) లైన్లు, అలాగే ప్రతిపాదిత రోడ్డు వెడల్పు విషయంలో తమకు ఉన్న ఆందోళనలను నివాసితులు రాజ్ జితేందర్ నాథ్ దృష్టికి తీసుకువచ్చారు.
దీనిపై స్పందించిన రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణ పనులు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పనుల అమలులో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి పనుల అమలులో ప్రజల సహకారం ఎంతో అవసరమని, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు సమన్వయంతో ముందుకు సాగితే సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటేష్, వెంకట్ గౌడ్‌తో పాటు స్థానిక నాయకులు, కాలనీ నివాసితులు పాల్గొన్నారు.

# మాల్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే రంగారెడ్డి**

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీశైలం ఆధ్వర్యంలో ఎన్నిక**

**గ్రామాల్లో పార్టీ పటిష్టతకు మరింత కృషి చేయాలి**

**పనిచేసే నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటా**

**ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి**



**యాచారం, జులై 17 (ప్రజాజ్యోతి):** పార్టీ అభ్యున్నతికి కష్టించి పనిచేసే వారిని ఎవరినైనా కాంగ్రెస్ పార్టీ గుర్తించి గౌరవిస్తుందని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోటె శ్రీశైలం ఆధ్వర్యంలో మాల్ గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా దొంతమోని. శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా భాస్కర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రమేష్ కు ఎమ్మెల్యే నియామక పత్రాలు అందజేశారు. పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే చెప్పారు. ప్రజా సంక్షేమం కోరి అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులంతా సంక్షేమ పథకాలు లబ్ధి పొందేలా చూడాలన్నారు. ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు త్వరలోనే అందివ్వనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీ లక్ష్మీపతి గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొలమోని రామకృష్ణ యాదవ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జయప్రకాష్, నాయకులు చీర శేఖర్, ముంత గణేష్ తదితరులు ఉన్నారు.

# యెన్కెపల్లి పురాతన ఇళ్లను కూల్చివేయాలి

**శిథిల భవనాలతో ప్రమాదం పొంచి ఉంది -- వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల విజ్ఞప్తి**



**మొయినాబాద్: జూలై 17 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో చాలా కాలంగా వదిలేసిన పురాతన, శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లు గ్రామస్థులకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. గోడలు బీటలు వారడం, పైకప్పులు కూలిపోయే స్థితిలో ఉండటంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయపడుతున్నారు. ఈ పాడుబడ్డ ఇళ్లలో పాములు, తేళ్లు, విషపురుగులు ఆశ్రయం పొందడంతో పాటు దోమలు అధికంగా పెరిగి పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని గ్రామస్థులు తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పాములు ఇళ్లలోకి ప్రవేశించడం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు భయాందోళనలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, గ్రామంలో ఆడుకునే పిల్లలకు కూడా ఈ శిథిల భవనాలు ప్రమాదకరంగా మారాయని స్థానికులు పేర్కొన్నారు. ఎప్పుడైనా గోడలు కూలిపోయే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
ఈ నేపథ్యంలో వార్డు ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి, సంబంధిత కౌన్సిలర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గ్రామంలో ఉన్న శిథిల ఇళ్లను గుర్తించి, యజమానులకు నోటీసులు జారీ చేసి అవసరమైతే వాటిని కూల్చివేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లక ముందే మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు

# శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి

**శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదు**

**-నార్సింగి ఇన్స్పెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి**




**రాజేంద్రనగర్, జూలై 17 (ప్రజా జ్యోతి)** నార్సింగి పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్గా విష్ణువర్ధన్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వర్తించిన హరికృష్ణ రెడ్డి గచ్చిబౌలిలోని పోలీసు శిక్షణ కేంద్రానికి బదిలీ కావడంతో, ఆయన స్థానంలో విష్ణువర్ధన్ రెడ్డిని ఉన్నత అధికారులు నియమించారు. శుక్రవారం ఉదయం హరికృష్ణ రెడ్డి నుంచి విష్ణువర్ధన్ రెడ్డి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com